PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక


విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 88 | 14 మంగళవారం, జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari



## పోలవరం ప్రాజెక్టును ఏరియల్

# వ్యూ ద్వారా పరిశీలించిన

### - ముఖ్యమంత్రి చంద్రబాబు

- స్పిల్‌వే, కాఫర్ డ్యామ్‌ల మధ్య పనులపై ఆరా
- గ్యాప్ 1, గ్యాప్ 2 పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన
- సీఎం వెంట మంత్రి నిమ్మల రామానాయుడు, అధికారులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం పోలవరం ప్రాజెక్టును పరిశీలించారు. ఏలూరు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన హెలికాప్టర్‌లో ప్రాజెక్టును ఏరియల్ వ్యూ ద్వారా వీక్షించారు. స్పిల్‌వే నుంచి గోదావరి వరద నీటి ప్రవాహాన్ని, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య జరుగుతున్న పనులను ఆయన విహంగ వీక్షణం ద్వారా పరిశీలించారు.అనంతరం, క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాజెక్టు పనుల పురోగతిపై ఆరా తీశారు. ముఖ్యంగా ఎర్త్ కం రాక్ ఫిల్ డ్యాం (ఈసీఆర్ఎఫ్)లోని గ్యాప్ 1, గ్యాప్ 2 పనులతో పాటు, నిర్మాణంలో ఉన్న విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించారు. ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, పనుల వివరాలను అధికారులు సీఎంకు వివరించారు.ముఖ్యమంత్రి పర్యటనలో ఆయన వెంట జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారులు ఉన్నారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో ఈ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

## భారత్‌లో పెరుగుతున్న విదేశీ విద్యార్థులు

### మనదేశంలో నేపాల్ విద్యార్థులే అత్యధికం

న్యూఢిల్లీ,జూలై13 (ప్రజా సీమ)

ఇండియాలో చదువుతున్న అంతర్జాతీయ విద్యార్థుల్లో నేపాల్ దేశానికి చెందిన వారే అత్యధికంగా ఉన్నారని కేంద్ర విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. 2023-24 అకాడమిక్ ఇయర్‌లో ఎక్కువ మంది విదేశీ విద్యార్థులకు ఆతిథ్యం ఇచ్చిన రాష్ట్రంగా కర్ణాటక ప్రథమ స్థానంలో నిలిచిందని ఆ సర్వే పేర్కొంది. కేంద్ర విద్యాశాఖ తాజాగా విడుదల చేసిన జాబితా ప్రకారం

2023-24 అకాడమిక్ ఇయర్‌లో దేశంలోని వివిధ కళాశాలలు 173 దేశాలకు చెందిన విద్యార్థులకు చోటు కల్పించాయి. దేశ వ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు, కళాశాలల్లో 58,134 మంది విద్యార్థులు ఎన్‌రోల్ చేసుకున్నారు. భారతదేశానికి చదువుకోవడానికి వచ్చే విదేశీ విద్యార్థులలో నేపాల్‌కు చెందిన వారు 24.1 శాతం మంది ఉన్నారు. ఆ తర్వాతి స్థానాల్లో యూఏఈ నుంచి 7 శాతం.. అమెరికా నుంచి 5.9 శాతం.. బంగ్లాదేశ్ నుంచి 5.9 శాతం మంది విద్యార్థులు ఉన్నారు. అత్యధిక విదేశీ విద్యార్థులు చదువుకోవడానికి ఎంచుకున్న రాష్ట్రంగా కర్ణాటక మొదటి స్థానంలో నిలిచింది. 2023-24 అకాడమిక్ ఇయర్‌లో 7,914 మంది విదేశీ విద్యార్థులు కర్ణాటకలో చదువుకున్నారు. రెండో స్థానంలో పంజాబ్.. మూడో స్థానంలో మహారాష్ట్ర నిలిచాయి. అంతర్జాతీయ విద్యార్థులలో 73.6 శాతం మంది అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో చేరారు.

## ప్రతీకార దాడులకు ఇరాన్ ఎత్తుగడ

### ట్రంప్, నెతన్యాహులను మట్టుబెట్టే ప్లాన్

### తాజాగా స్థానిక మీడియాలో రివెంజ్ లిస్ట్

టెహ్రాన్,జులై13 (ప్రజా సీమ)



ఇరాన్‌పై అమెరికా తాజా దాడులతో మరోమారు పశ్చిమాసిలో శాంతి కరువయ్యింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌లోని స్థానిక మీడియా.. 13 మంది విదేశీ నేతల పేర్లతో ఉన్న రివేంజ్ లిస్ట్‌ను ప్రచురించడం గమనార్హం. ఆ జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ సహా పలువురు ఐరోపా నేతల పేర్లు ఉన్నాయి.ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో నాటి సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తన తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని మొజ్తాబా ఖమేనీ ప్రతిజ్ఞ చేశారు. బాధ్యులైన వారు పర్యవసానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇది తమ దేశవ్యాప్తంగా ఉన్న డిమాండ్ అని.. దానిని కచ్చితంగా నెరవేరుస్తానని అన్నారు. ఈ నేపథ్యంలోనే తాజాగా ప్రతీకార జాబితా బయటకు రావడం చర్చనీయాంశమైంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ వ్యాప్తంగా పదుల సంఖ్యలో లక్ష్యాలపై తాము దాడి చేశామని, వాటిలో క్షిపణి, డ్రోన్ ప్రయోగ కేంద్రాలు, మందుగుండు సామగ్రి డంప్‌లు, కమ్యూనికేషన్ సాధనాలు, చిన్న బోట్ల వంటివి ఉన్నాయని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అనంతరం గల్ఫ్‌లోని పలు దేశాల్లో సైరన్లు వినిపించాయి. బహ్రెయిన్, కువైట్, ఖతార్, జోర్డాన్, ఒమన్‌లోని అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తాజాగా ఇరాన్ ప్రకటించింది. బహ్రెయిన్‌లోని అమెరికా డ్రోన్ ఫ్లీట్, రెండు క్షిపణి లాంచర్లు, క్షిపణులను నిల్వ చేసిన గిడ్డంగులను ధ్వంసం చేసినట్లు వెల్లడించింది. అగ్రరాజ్యం చేస్తోన్న దాడులతో పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేం దుకు ఇంతకాలంగా జరిగిన దౌత్యచర్చలు నిరుపయోగంగా మారాయని టెహ్రాన్ దుయ్యబట్టింది. అమెరికా వల్లే హర్మూజ్ జలసంధిలో అంతర్జాతీయ నౌకాయానానికి అంతరాయం ఏర్పడిందని ఆరోపించింది.

## పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్

### ముంబైలో పవన్ కుడి భుజానికి శస్త్రచికిత్స

### మూడు వారాల పాటు ఫిజియోథెరపీ అవసరమన్న వైద్యులు

### ఆదివారం పవన్‌ను పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ పరామర్శించారు. భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబైలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పవన్‌ను ఫడ్నవీస్ సోమవారం కలిసి, ఆయన ఆరోగక్షించారు.పవన్ కల్యాణ్ కుడి భుజానికి శనివారం సుమారు మూడున్నర గంటల పాటు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించారు. 2016లో ఆయన భుజానికి గాయమవగా, ఇటీవలి రాజకీయ పర్యటనల్లో అభిమానులు, కార్యకర్తల తాకిడి కారణంగా ఆ గాయం తీవ్రతరమైంది. దీంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని సూచించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నారని వైద్య బృందం వెల్లడించింది.



# ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ

### పనులను ప్రారంభించిన చంద్రబాబు

### గత వైసిపి, బ్యారేజీని నిర్లక్ష్యం చేసిందని విమర్శ

రాజమహేంద్రవరం,జూలై13 (ప్రజా సీమ)



మూడు జిల్లాల పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు సోమవారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను చంద్రబాబు ప్రారంభించారు. పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 2014-19 మధ్య కాలంలో ధవళేశ్వరం బ్యారేజీకి 58 కొత్త గేట్లను అప్పటి తెదేపా ప్రభుత్వం అమర్చింది. ఇప్పుడు సీడబ్ల్యూసీ సూచనల మేరకు మిగిలిన 117 గేట్లకు కొత్త గేట్లను అమర్చే పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సీఎం మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెల నాటికి కొత్త గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల నాటికి సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. బ్యారేజీని గొడ్డలి పార్టీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాటన్ బ్యారేజీ గేట్లను మార్చలేదని.. కొట్టుకుపోయినా పట్టించుకోలేదంటూ వైసీపీపై మండిపడ్డారు. గోదావరి పుష్కరాలకు ముందే బ్యారేజీ గేట్లను పునరుద్ధరణ చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్‌లో 72 శాతం పనులను పూర్తి చేశామని.. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని సీఎం తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు రాబోతున్నా యన్నారు. పుష్కరాలకు ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. రెండేళ్లలో సాగునీటి కోసం రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని.. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతే మరమ్మతులు చేశామని చెప్పుకొచ్చారు. పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యానికి 24 గంటల్లో డబ్బులు జమ చేశామన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అభిమానులు ఎక్కువని అన్నారు. పవన్ భుజానికి శస్త్ర చికిత్స జరిగిందని.. ముంబై వెళ్లి ఆయనను పరామర్శించినట్లు తెలిపారు. ఆరోగ్యం కుదుటపడ్డాకే విధుల్లోకి రావాలని పవన్‌కు చెప్పానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు.

### ఏ ముఖం పెట్టుకుని పరామర్శిస్తారు?: మంత్రి కొల్లు రవీంద్ర



పరామర్శల పేరుతో జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శవిశాఖ పడవ ప్రమాద బాధితులకు 72 గంటల్లోనే రూ.10 లక్షల సాయం అందించిన ప్రభుత్వంవైసీపీ హయాంలో 63 మత్స్యకార కుటుంబాలను పట్టించుకోలేదని ఆరోపణవేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచి అందించిన కూటమి సర్కార్‌జువ్వలదిన్నెలో చిచ్చుపెట్టాలని చూస్తే ఊరుకోబోమని జగన్‌కు హెచ్చరికఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసఎన్టీఆ తీరంలో ఇటీవల జరిగిన పడవ ప్రమాదంపై ప్రభుత్వం తక్షణం స్పందించిందని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నేవీ, కోస్ట్ గార్డ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టామఎంచి, కేవలం 72 గంటల వ్యవధిలోనే బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందించామని వివరించారు. భారతదేశ చరిత్రలోనే ఇంత వేగంగా సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.ఇలాంగతంలో వైజాగ్ హార్బర్‌లో 45 బోట్లు కాలి బూడిదైతే కనీసం పలకరించని జగన్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో 63 మంది మత్స్యకారులు సముద్రంలో గల్లంతై చనిపోతే, వారి కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పించలేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్ అని ఆరోపించారు. 63 కుటుంబాలకు రూ. 3.15 కోట్ల సాయం అందించి ఆదుకుందన్నారు.

## లావా నుంచి కొత్త 'విరాట్' సిరీస్ 5జీ, 4జీ ఫోన్లు... ఎప్పుడంటే!

### జూలై 21న లావా విరాట్ ఎ1 సిరీస్ ఫోన్ల విడుదల

5జీ, 4జీ వేరియంట్లలో రానున్న కొత్త స్మార్ట్‌ఫోన్లుజూలై 21న మధ్యాహ్నం 12 గంటలకు ఆవిష్కరించనున్నట్లు కంపెనీ ప్రకటనఫ్లిప్‌కార్ట్‌లో ప్రత్యేకంగా అందుబాటులోకి రానున్న ఫోన్లుబ్లూ, గోల్డ్ రంగులలో రానున్న విరాట్ ఎ1 మోడల్స్భారత మార్కెట్ కోసం దేశీయంగా తయారీభారతీయ స్మార్ట్‌ఫోన్ దిగ్గజం 'లావా', తన సరికొత్త 'విరాట్' సిరీస్‌ను మార్కెట్లోకి విడుదల చేసేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్‌లో భాగంగా 'లావా ఈ-కామర్స్ వేదిక ఫ్లిప్‌కార్ట్‌లో మాత్రమే ప్రత్యేకంగా లభించనున్నాయి. ఈ మేరకు ఫ్లిం బ్యాక్ ప్యానెల్‌పై ఆకర్షణీయమైన డిజైన్ ప్యాట్రన్ కనిపిస్తోంది. ఫోన్ కింది భాగంలో యూఎస్‌బీ టైప్-సి పోర్ట్, 3.5 ఎంఎం హెడ్‌ఫోన్ జాక్, స్పీకర్ గ్రిల్ వంటి ఫీచర్లు ఉన్నాయి.

ప్రజాసీమ

# ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ...

మొదటిపేజీ తరువాయి

టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని సీఎం తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు రాబోతున్నా యన్నారు. పుష్కరాలకు ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. రెండేళ్లలో సాగునీటి కోసం రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని.. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతే మరమ్మతులు చేశామని చెప్పుకొచ్చారు. పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యానికి 24 గంటల్లో డబ్బులు జమ చేశామన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అభిమానులు ఎక్కువని అన్నారు. పవన్ భుజానికి శస్త్ర చికిత్స జరిగిందని.. ముంబై వెళ్లి ఆయనను పరామర్శించినట్లు తెలిపారు. ఆరోగ్యం కుదుటపడ్డాకే విధుల్లోకి రావాలని పవన్‌కు చెప్పానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు

# నీట్ మెరిట్ విద్యార్థులకు భారీ ఊరట....

మొదటిపేజీ తరువాయి

వీటితో కలిపి ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో కొత్తగా లభించిన సీట్ల సంఖ్య 325కు చేరింది. పిడుగురాళ్ల వైద్య కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో 100 సీట్లతో ప్రవేశాలు జరిపేందుకు ఎన్ఎంసి అనుమతినిచ్చింది. అదే విధంగా విజయవాడ ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలకు అదనంగా 75 సీట్లను ఎన్ఎంసి మంజూరు చేసింది. ఈ మేరకు జాతీయ వైద్య మండలి(ఎన్ఎంసి) లెటర్ ఆఫ్ పర్మిషన్లను సోమవారం జారీ చేసింది. ఇప్పటికే కడప ప్రభుత్వ వైద్య కళాశాలకు 75, నెల్లూరు ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాలకు 25 సీట్ల పెంపునకు ఎన్ఎంసి ఆమోదం తెలిపింది. పాడేరు ప్రభుత్వ వైద్య కళాశాలలో 50 అదనపు ప్రవేశాలు జరుగనున్నాయి. దీంతో ఈ ఒక్క విద్యా సంవత్సరంలోనే రాష్ట్రానికి ప్రభుత్వ వైద్య కళాశాల ల ద్వారా 325 అదనపు ఎంబీబీఎస్ సీట్లు లభించినట్లైంది. 2024-25 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 505 సీట్లు అదనంగా లభించాయి. ఎంబీబీయస్ సీట్లు భారీగా పెరగడంతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న నీట్ మెరిట్ విద్యార్థులకు ఊరటనిస్తోంది. మంత్రి శ్రీ సత్యకుమార్ నిరంతర కృషి ఈ ఫలితాల వెనుక రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ చేసిన నిరంతర కృషి కీలకంగా నిలిచింది. ఎన్ఎంసి అనుమతులు పెండింగ్‌లో ఉన్న ప్రతి కళాశాల పురోగతిని స్వయంగా సమీక్షిస్తూ, ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ, ఎన్ఎంసి ఉన్నతాధికారులతో పలుమార్లు సంప్రదించి రాష్ట్ర ప్రతిపాదనలకు ఆమోదం వచ్చేలా మంత్రి సమన్వయం చేశారు. అధికారులు గుర్తించిన లోపాలను వెంటనే సరిచేసేలా ప్రత్యేక దృష్టి సారించడంతో వరుసగా ఫలితాలు వస్తున్నాయి. అత్యంత కీలకమైన పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాల విషయంలో సాంకేతిక అంశాలు అడ్డంకిగా మారిన సమయంలో మంత్రి స్వయంగా వ్యవహారాన్ని పర్యవేక్షించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, అధ్యాపకులు, పరికరాల కల్పనను వేగవంతం చేయడంతో ఎన్ఎంసి 100 ఎంబీబీఎస్ సీట్లతో అనుమతి మంజూరు చేసింది. దీంతో ఈ విద్యా సంవత్సరంలోనే అక్కడ తొలి బ్యాచ్ విద్యార్థులు అడుగుపెట్టనున్నారు. కూటమి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాలల్లో అదనంగా భారీ స్థాయిలో 505 ఎంబిబియస్ ప్రవేశాలకు అవకాశం లభించడంపై మంత్రి సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీని వలన పేద విద్యార్థులకు ఎంతగానో ప్రయోజనం చేకూరుతుందన్నారు. విద్యార్థులకు ఎలా ఉపయోగం రాష్ట్రంలో ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు పెరగడం వల్ల నీట్‌లో అర్హత సాధించిన మెరిట్ విద్యార్థులకు ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రవేశ అవకాశాలు మరింత పెరగనున్నాయి. గతంలో కొద్దిపాటి ర్యాంకు తేడాతో ప్రభుత్వ సీటు కోల్పోయిన అనేక మంది పేద విద్యార్థులకు ఇప్పుడు అవకాశం దక్కే పరిస్థితి ఏర్పడుతోంది. ఖరీదైన ప్రైవేట్ వైద్య కళాశాలలను ఆశ్రయించాల్సిన అవసరం ఈమేరకు తగ్గనుంది. పేద విద్యార్థుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కూడా వైద్య విద్య అందుబాటులోకి రానుంది. అదనపు ప్రవేశాలతో రాష్ట్రానికి అవసరమైన వైద్యులు అందుబాటులోకొస్తారు.ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 2026-27లో సీట్ల పెంపు ఇలా...నెల్లూరు-25 పాడేరు-50కడప -75విజయవాడ-75పిడుగురాళ్ల -100 -మొత్తం-325 కూటమి ప్రభుత్వ హయాంలో 1055 అదనపు ఎంబిబియస్ సీట్లు 2024-25 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ వైద్య కళాశాలల్లో 505, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో 550 అదనపు ఎంబిబియస్ ప్రవేశాలకు అనుమతులు లభించాయి. ఎన్ఎంసి నియమాల మేరకు ప్రైవేట్ వైద్య కళాశాలల్లో అదనంగా 50 శాతం సీట్లు గవర్నమెంట్ కోటాలో ( కన్వీనర్ కోటా) 275 సీట్లు విద్యార్థులకు దక్కుతాయి. మొత్తమ్మీద...2024-25 నుండి కూటమి ప్రభుత్వ హయాంలో 1055 అదనపు ఎంబిబియస్ సీట్లకు అనుమతులొచ్చాయిఈ అదనపు సీట్లతో రాష్ట్రంలో మొత్తం ఎంబిబియస్ సీట్ల లభ్యత 7090కి పెరిగింది. ఇందులో 15 శాతం సీట్లు ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో లభించడం విశేషం

# గోదావరి డెల్టాకు శాశ్వత భద్రత..!

మొదటిపేజీ తరువాయి

2.9 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం, 32.2 లక్షల క్యూసెక్కుల వరదను తట్టుకునే సామర్థ్యంతో పాటు ఈస్టర్న్, సెంట్రల్, వెస్టర్న్ డెల్టాల్లో కలిపి 10.13 లక్షల ఎకరాలకు సాగునీరు అందేలా బ్యారేజీ ఉపయోగపడుతోందన్నారు. అయితే 50 ఏళ్లకు పైగా గేట్లు, మోటార్లు, విద్యుత్ వ్యవస్థలు పాతబడటంతో వాటి ఆధునీకరణ అత్యవసరమైందని ముఖ్యమంత్రి చెప్పారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం రూ.32 కోట్లతో కొత్త గేట్లను అమర్చిందని, ఇప్పుడు మిగిలిన పాత గేట్ల స్థానంలో 117 కొత్త గేట్లను తొమ్మిది నెలల్లో అమర్చేలా చర్యలు ప్రారంభించామని సీఎం తెలిపారు. గత పాలకులు ఇరిగేషన్ ప్రాజెక్టులను కనీస నిర్వహణ కూడా చేపట్టలేదని విమర్శించారు. గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని... కనీసం గ్రీజ్ పెట్టేందుకు అవసరమైన నిధులను కూడా గత పాలకులు ఇవ్వలేదని ముఖ్యమంత్రి అన్నారు. తుంగభద్ర ప్రాజెక్టుకు మొత్తంగా కొత్త గేట్లను బిగించామని వివరించారు. తాము గత రెండేళ్లలోనే సాగునీటి రంగానికి రూ.24 వేల కోట్లు వెచ్చించామని ముఖ్యమంత్రి తెలిపారు.పోలవరం నిర్వాసితులను ఆనందంగా ఉంచుతాం.ఒకప్పుడు కోనసీమలో వరికి మద్దతు ధర లేక రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే పరిస్థితి నెలకొంటే, ఇప్పుడు రైతుల ధాన్యానికి గిట్టుబాటు ధరతో పాటు విక్రయించిన 24 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించిందని సీఎం విమర్శించారు. 2014-19 మధ్య 72 శాతం పనులు పూర్తిచేయగా, ఆ తర్వాత ఐదేళ్లలో కేవలం 2 శాతం పనులు మాత్రమే జరిగాయని అన్నారు. టీడీపీ ప్రభుత్వం కొనసాగి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు వేగవంతమై ప్రస్తుతం 89 శాతం పురోగతి సాధించామని తెలిపారు. నిర్వాసితులకు పూర్తి న్యాయం చేస్తామని, పునరావాసం, పరిహారం విషయంలో ఎలాంటి రాజీ ఉండదన్నారు. వారిని ఆనందంగా ఉంచుతామని... అనుకున్న సమయానికి పోలవరం ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ప్రకటించిన క్యాలెండర్ కు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు చేపడుతోందని చెప్పారు. పోలవరం పూర్తయితే గోదావరి జిల్లాలకు నీటి సమస్య శాశ్వతంగా తీరుతుందని, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టా, రాయలసీమకు




తరలించి అక్కడి వ్యవసాయ రూపురేఖలనే మార్చామని ముఖ్యమంత్రి వివరించారు. మైక్రో ఇరిగేషన్ విస్తరించడంతో ఉద్యాన పంటలు అభివృద్ధి చెందాయని, పరిశ్రమలకు నీటి సరఫరా సాధ్యమై కియా వంటి భారీ పరిశ్రమలు రాయలసీమకు వచ్చాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.కూటమిపై గోదావరి జిల్లాల ప్రజల అభిమానం తరగనిదిగోదావరి ప్రజలు అభివృద్ధిని ఆదరించే స్వభావం కలవారని, గతంలోనూ టీడీపీకి అపూర్వ ఆదరణ ఇచ్చారని చంద్రబాబు గుర్తు చేశారు. 2024 ఎన్నికల్లో కూటమికి ఇచ్చిన భారీ విజయాన్ని రాష్ట్ర అభివృద్ధికి ఇచ్చిన ఆశీర్వాదంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల సహకారం, భగవంతుడి ఆశీస్సులతో ఆర్థిక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, పుష్కర ఘాట్ల అభివృద్ధితో పాటు రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో సుమారు రూ.1,200 కోట్లతో మౌలిక వసతులు కల్పించనున్నట్లు వెల్లడించారు. పిచ్చుకలంక, బొబ్బర్లంక ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని, కోనసీమకు రైల్వే లైన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారు. కోవ్వూరులో కోకో సిటీ ఏర్పాటు చేయనున్నట్లు కూడా ప్రకటించారు. ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందిస్తున్నామని, మెట్ట ప్రాంతాల్లో పామాయిల్, కోకో సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తోందని చెప్పారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో రైతులు పంటల ఎంపికలో శాస్త్రీయ విధానాలు అనుసరించాలని సీఎం సూచించారు.అభివృద్ధి-సంక్షేమమే కూటమి లక్ష్యంరాష్ట్ర పునర్నిర్మాణమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో కలిసి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ నెలలోనే తల్లికి వందనం నిధులు జమ చేస్తామని, సామాజిక భద్రత పెన్షన్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నప్పటికీ ప్రజల మధ్యకే రావాలనే తపనతో ఉన్నారని, ముంబై వెళ్లి ఆయనను పరామర్శించి పూర్తిగా కోలుకున్న తర్వాతే ప్రజాసేవలో పాల్గొనాలని సూచించినట్లు చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్, రౌడీయిజంపై రాజీపడబోమని సీఎం హెచ్చరించారు. మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు, వ్యక్తిత్వ హననం, సోషల్ మీడియా దుర్వినియోగాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. గంజాయిని ప్రోత్సహించే వారిపైనా, మహిళలను కించపరిచే వారిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రౌడీలతో, బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్ లను మించి గొడ్డలి పార్టీతోనే సమస్యలు సృష్టిస్తోందని సీఎం మండిపడ్డారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుటుంబ సభ్యులపై అసభ్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని... ఆడవాళ్లని అసభ్యంగా మాట్లాడే వారిని గొడ్డలి పార్టీ సమర్థిస్తోందని విమర్శించారు. సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తూ... గొడ్డలి పార్టీ నేతలు ఫైనాన్స్ చేస్తున్నారు.. స్టూడియోలు పెట్టిస్తున్నారని విమర్శించారు. గంజాయి, బ్లేడ్ బ్యాచ్ లను గొడ్డలి పార్టీ సపోర్ట్ చేస్తోందని... వారికి డబ్బులిచ్చి ప్రోత్సహిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. వీళ్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, పొంగూరు నారాయణ, వాసంశెట్టి సుభాష్, ఎంపీ గంటి హరీష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సింగరాయ కొండలో మంత్రుల పర్యటన

మొదటిపేజీ తరువాయి

బీసీ గురుకులాలను స్థాపించిన ఘనత దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావుది అని తెలిపారు. సీఎం చంద్రబాబు వందలాది బీసీ గురుకులాలను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. సమాజం నుంచి పేదరికాన్ని పారదోలాలని సీఎం చంద్రబాబు పీ 4 విధానం తీసుకువచ్చారని పేర్కొన్నారు. మన చుట్టు పక్కల ఉన్న పేదల కోసం ధనవంతులు ఎంతో కొంత సాయం చేయాలనే సదుద్దేశంతో పీ 4 విధానాన్ని సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని ప్రస్తావించారు. కార్పొరేట్ విద్యాసంస్థల కంటే ఎంజేపీ సీట్లకే డిమాండ్ ఎక్కువగా ఉందని వెల్లడించారు. పదోతరగతి, ఇంటర్‌లో ఎంజేపీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని మంత్రి సవిత ప్రశంసించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫొటోతో కూడిన విద్యామిత్ర కిట్లను అందజేస్తున్నామని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకొస్తున్న సంస్కరణల ఫలితంగా పదోతరగతి, ఇంటర్‌లో గతంలో ఎన్నడూలేనివిధంగా ఈ ఏడాది ఫలితాలు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం ఏపీలో 109 గురుకులాలు ఉండగా, ఈ ఏడాది కొత్తగా మరో 10 గురుకులాలను ప్రారంభించామని చెప్పుకొచ్చారు. 6 ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేశామని వెల్లడించారు. రూ.500 కోట్ల సాస్కీ నిధులతో ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు ఏర్పాటు చేశామని అన్నారు. కొత్తగా బీసీ హాస్టళ్లకు బదులు గురుకులాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని చెప్పారు. ఎంజేపీ స్కూళ్లు, బీసీ హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

# గౌతోజీగూడెంలో విద్యార్థులకు ఉచిత బస్ పాసుల పంపిణీ

## సొంత నిధులతో బస్ పాసులు అందజేసిన ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు

## ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు వెంకటేష్

మనోహరాబాద్, జూలై 13. (ప్రజా సీమ)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం గౌతోజీగూడెం గ్రామంలో విద్యార్థుల విద్యాభ్యాసానికి ప్రోత్సాహం అందించే లక్ష్యంతో గ్రామ ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు తన సొంత నిధులతో విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అందజేశారు. ఈ బస్ పాసుల పంపిణీ కార్యక్రమం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిద్దిపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి నత్తి మల్లేష్ ముదిరాజ్, మనోహరాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు వెంకటేష్ హాజరై విద్యార్థులకు బస్ పాసులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నత్తి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులు రవాణా ఖర్చుల కారణంగా చదువుకు దూరం కాకుండా ఉండేందుకు ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు తన సొంత డబ్బులతో బస్ పాసులు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుపై పెట్టుబడి పెట్టడమే నిజమైన సామాజిక సేవ అని, ప్రజాప్రతినిధులు సమాజం పట్ల ఇలాంటి బాధ్యతతో ముందుకు రావాలని అన్నారు.దమండల అధ్యక్షుడు వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి వెంటనే బస్ పాసులు అందించడం ఉప సర్పంచ్ నాగరాజు సేవాభావానికి నిదర్శనమని కొనియాడారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజు మాట్లాడుతూ, గ్రామంలోని ఏ విద్యార్థి కూడా రవాణా సమస్యల కారణంగా చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో బస్ పాసులు అందజేశానని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సంక్షేమం, గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షుడు ఎర్ర శేఖర్, పార్టీ నాయకులు, గ్రామ ప్రముఖులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. తమకు ఉచితంగా బస్ పాసులు అందించిన ఉప సర్పంచ్ ఎర్ర నాగరాజుకు విద్యార్థులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.




# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ జూలై 13 (ప్రజా సీమ)

ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్‌ఓ స్వామి, ఆర్డీవో షర్మిలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 170 దరఖాస్తులు అందగా, వాటిలో గృహ నిర్మాణ శాఖకు 59, కరీంనగర్ నగరపాలికకు 50 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత అధికారులు ప్రతి దరఖాస్తును సత్వరమే పరిష్కరించాలని ఆమె సూచించారు.



# సంపాదకీయం

# గ్రామాల అభివృద్ధి పట్టని పాలకులు !

పల్లె కన్నీరు పెడుతోంది. మంచినీటి కోసం కన్నీరు పెడుతోంది. సాగునీటి కోసం రైతన్న కన్నీరు పెడుతున్నాడు. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరించామన్న పెద్దమనుషులు గ్రామాలకు వస్తే..చెరువులు ఎలా ఉన్నయో కనిపిస్తాయి. మిషన్ కాకతీయతో చెరువుల పునరుద్ధరణ కార్యక్రమం అంతా బోగస్. ఎక్కడా చెరువుల పునరుద్ధరణ జరగలేదు. జరిగితే ఇవాళ చెరువుల్లో నీటి చుక్కకూడా లేకుండా పోదు. వర్షాలు వెనక్కి పోవడంతో గ్రామాల్లో మంచినీటి సమస్యల తరుముకు వస్తోంది. పట్టణాల్లో ఇప్పుడిప్పుడే మళ్లీ ట్యాంకర్లు తిరుగుతున్నాయి. దీర్ఘకాలిక ప్రణాళికలు లేకపోవడం వల్ల భూగకభ జలాలు వట్టి పోయాయి. తాత్కాలిక చర్యలతో ప్రభుత్వాలు ఏళ్లుగా కాలయాపన చేస్తూ వచ్చాయి. ఈ క్రమంలో ఏళ్లుగా గ్రామాలు కునారిల్లుతున్నాయి. కనీస వసతులు లేవు. గ్రామాల అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధికి అంతా కలసి రావాలి. గ్రామాలను బలోపేతం చేస్తేనే, గ్రామాల ఆర్థిక వ్యవస్థలు బలపడితేనే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందగలదు. అందువల్ల ఇప్పటి నుంచే గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా ఆలోచన చేయాలి. నిరంతరంగా ప్రభుత్వంపై ఆధారపడే దుస్థితి నుంచి తప్పించాలి. అమరావతి పేరుతో ఎపిలో గ్రామాలను పట్టించు కోవడం లేదు. బలవంతంగా రైతుల నుంచి భూములు లాక్కుంటున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. పంటలు వేసుకున్న పొలాలను జెసిబిలతో దున్నుతూ రైతులను వీధుల్లో పడేస్తున్నారు. వారికి గౌరవప్రదమైన పరిహారం కూడా చెల్లించడం లేదు. చంద్రబాబు నిరంకుశ విధానాలకు ఇది పరాకాష్టగా నిలుస్తోంది. తెలంగాణో ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుద్ధరణ వంటి వాటికి ఇస్తున్న ప్రాధాన్యం గ్రామాలకు దక్కడం లేదు. దేశ పురోభివృద్ధి, ఆర్థికంగా బలోపేతంలో పదిశాతం భాగస్వామ్యం అవుతామంటున్న సిఎం రేవంత్ రెడ్డి, గ్రామాలను విస్మరిస్తే అనుకున్న ఫలితాలను సాధించలేరు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలపై ఒత్తిడి తగ్గగలదు. గ్రామాల్లో విద్య,వైద్యం, పారిశుధ్యం, పచ్చదనం వంటివన్నీ ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ప్లాస్టిక్ భూతంలా వెన్నాడుతోంది. పర్యావరణం దెబ్బతింటోంది. మొక్కలు నాటడం లేదు. కోతులను తరమడం లేదు. భూగర్భ జలాలను పెంచే ప్రయత్నాలు సాగడం లేదు. ఈ సమస్యలన్నీ పరిష్కరించలేని వేమీ కాదు. అందువల్ల వెంటనే ఇందుకు కార్యాచరణ చేయాలి. ప్రజల భాగస్వామ్యంతోనే ఇవన్నీ సాధ్యం. అలాగే ప్రజలను బాధ్యులుగా కూడా చేయాలి. అన్నీ ప్రభుత్వం చేస్తుందనే ధోరణి నుంచి బయపటడేలా చేయాలి. నా గ్రామాన్ని నేనే కాపాడుకోవాలన్న నినాదంతో ముందుకు సాగాలి. సర్పంచ్‌లను అందుకు బాధ్యులను చేయాలి. అనవసర పథకాలకు వేలకోట్లు తగలేసే బదులు గ్రామాలను పురోగించేలా చేసే కార్యాచరణకు నిధులు వెచ్చించాలి. తెలంగాణను ముందువరసలో నిల బెడతా మంటున్న సిఎం రేవంత్ రెడ్డి గ్రామాలను విస్మరిస్తే ముందుకు సాగలేరు. ప్రధానంగా తాగునీటి సమస్య, వైద్యరంగాలను, విద్యారంగాన్ని బలోపతేం చేస్తూ పోవాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యచరణ ఉంటే నిరుద్యోగిత కూడా తగ్గుతుంది. వ్యవసాయాధిరత చిన్న పరిశ్రమలకు ఊతం ఇచ్చే చర్యలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రపంచంలో తెలంగాణకు ముఖ్యంగా రాజధాని హైదరాబాద్‌కు అత్యధిక ప్రాధాన్యతను కలిగి ఉన్నది. చారిత్రకంగా, భౌగోళికంగా, ఆర్థికంగా దేశ అభివృద్ధిలో తెలంగాణ అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ అబివృద్ధి ఆధునిక, హైటెక్ రాజధానిగా అభివృద్ధి చెందింది. దేశంలో ప్రధాన మెట్రో సిటీలుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ, చెన్నై, ముంబయ్, కలకత్తాల కంటే అనువైన వాతావరణ పరిస్థితులు హైదరాబాటంతటా అవే పురోగమిస్తాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తే హైదరాబాద్‌పై ఒత్తిడి తగ్గుతంది. పదిశాతం దృష్టి గ్రామాలపై పెట్టినా అవి అల్లుకు పోతాయి. ప్రధానంగా వ్యవసాయాధారిత పరిశ్రమలతో యువతను గ్రామాలకు మళ్లించాలి. దాంతో ఆర్థికంగా ఎదుగుదలతో పటు గ్రామాలు పురోగమిస్తాయి. చైనా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా వంటి దేశాలతో పోటీపడటం... తప్పు లేదు. అందుకు తగ్గట్లుగా గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయగలిగితేనే ఇది సాధ్యం అవుతుంది. 2047 నాటి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిర్మించటం విజన్ డాక్యుమెంట్ లక్ష్యం కనుక, మనం వ్యవసాయ రంగంలో అగ్రభాగాన ఉన్నాం కనుక వ్యవసాయోత్పత్తులు, అనుబంధ రంగాలను బలోపేతం చేసుకుంటూ పోతే, ఆర్థికంగా ఎదగడానికి నిచ్చెనగా మారగలదు. దీనికోసం ప్రధానంగా సేవలు, పారిశ్రామిక రంగంపై దృష్టి కేంద్రీకరించాలి. మద్దతుగా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని స్థానిక వనరులను ఉపయోగించుకంటే అభివృద్ధికి దోహదపడగలదు.చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకునే దుస్థితి రాకుండా చూసుకోవాలి. ఓవైపు రాష్ట్రమంతటా ఎల్ నినో ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. అప్పుడప్పుడు మబ్బులే తప్ప వానలు పడటం లేదు. ఒక్కోరోజు వాతావరణం ఎండాకాలాన్ని తలపి స్తున్నది. పంటలు సాగు చేసేందుకు రైతులు వెనుకాడుతున్న పరిస్థితి కనపడుతోంది. గతేడాది కంటే ప్రస్తుతం రాష్ట్రంలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గనుంది. దేశంలో పంటల సాగుపై ఎల్ నినో తీవ్ర ప్రభావాన్ని చూపిస్తున్నది. ఎల్ నినో తీవ్ర రూపం దాల్చడంతో వానలు కరువయ్యాయి. మబ్బులే తప్ప చినుకు జాడలేదు. ఇప్పటివరకు రాష్ట్రంలో 21శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్‌లో చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షాలుపడలేదు. జూలై సగం నెల గడుస్తున్నా వానలు ముఖం చాటేసాయి. ఈ నెలలోనూ వర్షాలు కురువకపోవచ్చనే అంచనాలను వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో రైతుల్లో తీవ్ర ఆందోళన నెలకొన్నది. ప్రస్తుత పరిన ముందుగానే పంటలు వేస్తే తర్వాత వర్షాలు కురువకపోతే పెట్టుబడి నష్టపోయే ప్రమాదం ఉంటుందని రైతులు భయపడుతున్నారు. దీంతో పంటలు సాగు చేసేందుకు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. ఇదంతా కూడా గ్రామాల్లో వాననీటిని ఒడిసి పట్టకపోవడం వల్ల జరిగిన నష్టంగా గుర్తించాలి. ఇప్పటికైనా గ్రామాల్లో తాగు, సాగునీటి ప్రాజెక్టును పునరుద్ధరించడం ద్వారా అభివృద్ధికి అడుగులు వేయాలి.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమం నిర్వహన.

- జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 66 ప్రజా ఫిర్యాదుల స్వీకరణ.
- ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా, నిష్పక్షపాతంగా విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు.
- ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేసిన జిల్లా ఎస్పీ.

(ప్రజా సీమ) తిరుపతి.



తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., అధ్యక్షతన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 66 పిటిషన్లను స్వీకరించి, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఫిర్యాదుదారుల వినతులను ఓర్పుతో ఆలకించిన జిల్లా ఎస్పీ, ప్రతి పిటిషన్‌ను నిష్పక్షపాతంగా విచారించి చట్టపరమైన చర్యలు వేగవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.అందిన ప్రతి పిటిషన్‌ను వెంటనే సంబంధిత అధికారులకు పంపించి, నిర్ణీత గడువులో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించడంతో పాటు సమస్యకు తగిన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం లేదా నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి అధికారి ప్రజల పట్ల సేవాభావంతో, పారదర్శకంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ రవి మనోహర ఆచారి (శాంతిభద్రతలు), శ్రీలత (మహిళా పోలీస్ స్టేషన్), ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## విద్యా దీప్తి బి.ఎస్. రావు సేవలు చిరస్మరణీయం: ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

(ప్రజా సీమ) - వెంకటగిరి

వెంకటగిరి పట్టణంలోని రాజా వీధిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో ఆ సంస్థ వ్యవస్థాపకులు, విద్యా రంగానికి విశిష్ట సేవలు అందించిన దివంగత బి.ఎస్. రావు వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆలూరు రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొని బి.ఎస్. రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆలూరు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ, బి.ఎస్. రావు విద్యను వ్యాపారంగా కాకుండా సమాజ సేవగా భావించి లక్షలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలను స్థాపించారని తెలిపారు. ఆయన చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యా విధానం వల్లే శ్రీ చైతన్య సంస్థలు దేశవ్యాప్తంగా విశేష గుర్తింపు పొందాయని అన్నారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడం, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవడం, విద్య ద్వారానే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చనే నమ్మకాన్ని కల్పించడం బి.ఎస్. రావు చేసిన గొప్ప సేవలని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఉపాధ్యాయుడు, ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీన్ చంద్రశేఖర్, ప్రైమరీ ఇంచార్జ్ దివ్య, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి, పి ఈ టి లావణ్య, మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు



## దలువాయి చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్న ఇటుక బట్టీల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి.

### తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారికి సీపీఎం వినతిపత్రం

(ప్రజా సీమ) : తిరుపతి.

తిరుపతి రూరల్ మండలం దలువాయి చెరువులో ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తవ్వి ఇటుక బట్టీలకు తరలిస్తున్న యాజమాన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆధ్వర్యంలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)కి వినతిపత్రం సమర్పించడం జరిగింది. వినతిపత్రం సమర్పించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుఎస్. జయచంద్ర, జి. చిన్న బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ, దలువాయి చెరువు గ్రామ ప్రజలకు, రైతులకు ఎంతో కీలకమైన నీటి వనరని పేర్కొన్నారు. చెరువులో మట్టిని యథేచ్ఛగా తరలించడం వల్ల చెరువు సహజ స్వరూపం దెబ్బతిని, భవిష్యత్తులో నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే విధంగా జరుగుతున్న ఈ అక్రమ మట్టి తవ్వకాల వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఇటుక బట్టీల యాజమాన్యాలపై రెవెన్యూ, గనులు, పోలీసు శాఖలు సంయుక్తంగా విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ మట్టి తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు, చెరువులు, సహజ వనరులను కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సీపీఎం నాయకులు హెచ్చరించారు.



## వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత బుజ్జిరెడ్డి ఆకస్మిక మృతి

### అంత్యక్రియల్లో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

### బుజ్జిరెడ్డి మరణం పార్టీకి తీరని లోటు: మోహిత్‌రెడ్డి

(ప్రజా సీమ) : తిరుపతి రూరల్.

తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకం పంచాయతీ మాజీ సర్పంచ్, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నేత జీపాలెం బ్రహ్మానందరెడ్డి (బుజ్జిరెడ్డి) సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మరణవార్త తెలుసుకున్న వెంటనే చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి కుంట్రపాకంలోని ఆయన నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం బుజ్జిరెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న మోహిత్‌రెడ్డి, పాడె మోసి చివరి వీడ్కోలు పలికారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ, బుజ్జిరెడ్డి మరణం ఆయన కుటుంబానికే కాకుండా వైఎస్ఆర్‌సీపీకి కూడా తీరని లోటని అన్నారు. పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబంతో బుజ్జిరెడ్డికి ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. బుజ్జిరెడ్డి మృతి వార్తతో తిరుపతి రూరల్ మండలంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కుంట్రపాకానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అంత్యక్రియల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## జలధార - జలహారతి పనులను వేగవంతం చేయాలి

### పోలవరం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా.

### తిరుపతి జిల్లా నుంచి వీడియో కాన్ఫిరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

(ప్రజా సీమ) : తిరుపతి.

రాష్ట్రంలో జల వనరుల సద్వినియోగం, మిగులు జలాలను లోటు ప్రాంతాలకు తరలించడం, సాగునీటి వనరులను విస్తరించడం లక్ష్యంగా చేపట్టిన జలధార -- జలహారతి కార్యక్రమం కింద చేపడుతున్న పనుల పురోగతి ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సంబంధిత కార్యదర్శులతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. సోమవారం పోలవరం ప్రాజెక్టు నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా చేపడుతున్న జలధార -- జలహారతి పనుల పురోగతి, అభివృద్ధి కార్యక్రమాల ప్రతిపాదనలు, పరిపాలన అనుమతులు, సాంకేతిక అంశాలు, పనుల వేగవంతంపై ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకుంటూ మిగులు నీటిని లోటు ప్రాంతాలకు తరలించడం ద్వారా సాగునీటి విస్తీర్ణాన్ని పెంచాలని, రైతులకు శాశ్వత ప్రయోజనం చేకూరేలా పనులను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు. తిరుపతి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్‌లో జలవనరుల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధాకృష్ణ, డ్వామా పిడి మద్దిలేటి, భూగర్భ జల అధికారి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు

**- అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి**

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం**

మదనపల్లె (ప్రజా సీమ) :

పిజిఆర్ఎస్ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చూపరాదని,అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతగా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కలెక్టర్ తోపాటు జేసీ శివ్ నారాయణ శర్మ,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,డిఆర్ఓ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్డిసి మాధవ కృష్ణారెడ్డి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు.అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు.పెండింగ్ దరఖాస్తులు,బియాండ్ ఎస్-ఎల్ఏ,రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు.అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.మదనపల్లి మండలం,పెంచుపాడు గ్రామం కట్టుబావి హాబిటేషన్ కు చెందిన ఎర్రమంచి గంగులప్ప దివ్యాంగురాలైన తన కూతురికి పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని అర్జీ సమర్పించారు.పెద్దమండ్యం మండలలానికి చెందిన కే.రెడ్డిప్యారి తన భర్త 2025 డిసెంబరులో మృతి చెందారని,కూలీపని చేసుకునే తనకు ఎలాంటి జీవనాధారం లేకుండా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని,వితంతు పెన్షన్ మంజూరు చేయవలసిందిగా అర్జీ సమర్పించారు.సదుం మండలంకి చెందిన ఎం.శ్వేత,పేదరాలనైన తనకు ఎలాంటి నివాసం లేదని,ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 279 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు జాయింట్ కలెక్టర్,సబ్ కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా కన్నెమడుగు హైస్కూల్ పూర్వవిద్యార్థుల అపూర్వ కలయిక

**- చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్న స్నేహితులు**

**- విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

మదనపల్లె (ప్రజా సీమ) :

తంబళ్లపల్లి మండలం,కన్నెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991- 1992 ఏడాది 10వ తరగతి పూర్తిచేసిన పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం రాత్రి మదనపల్లి పట్టణం,బైపాస్ రోడ్డులోని ఓ ప్రవేట్ ఫంక్షన్ హాల్ నందు సందడిగా జరిగింది.ఇందులో భాగంగా మిత్రులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని,చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.అదేవిధంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయులు సహదేవ రెడ్డి,కోదండ నాయుడు,సత్తార్ బేగ్,అమరనాథ్ రెడ్డిలను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మావద్ద పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేసి వివిధ రంగాలలో స్థిరపడిన మా విద్యార్థులు మూడు దశాబ్దాల తర్వాత ఇలా మమ్మల్ని ఆహ్వానించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు.వారి అల్లరి చేష్టలు,మా దండనలు ఇంకా కళ్ళ ముందు మెదలాడుతూ ఉన్నాయన్నారు.పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ కన్నెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి వరకు విద్యాభ్యాసం చేసి 35 సంవత్సరాల తర్వాత మళ్లీ అందరూ ఒకచోట కలుసుకోవడం మధురానుభూతిని పంచిందన్నారు.ప్రతి ఒక్కరూ వారు ఎంచుకున్న రంగాల్లో అద్భుత ప్రగతిని సాధించి వివాహాలు చేసుకుని పిల్లలతో ఆనందంగా జీవిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.మాకు విద్యాబుద్ధులు నేర్పి ఇంతటి వారిని చేసిన ఉపాధ్యాయులను సన్మానించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.అనంతరం అందరూ సరదాగా కబుర్లు చెప్పుకుంటూ విందు భోజనం చేశారు.



## టీజీటెట్-జూన్ 2026 ఫలితాల విడుదల

**- ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టీజీటెట్**

**- 21న విడుదల చేస్తామన్న విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్**

హైదరాబాద్,జులై13 (ప్రజాసమీక్ష)

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష టీజీటెట్-జూన్ 2026 ఫలితాలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. జూన్ 16 నుంచి 22 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో 10 సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1,53,752 మంది దరఖాస్తు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేక టీజీటెట్ నోటిఫికేషన్‌ను జూలై 21న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఆ పరీక్షలు సెప్టెంబర్ సెప్టెంబర్ 7 నుంచి 11 వరకు సీబీటీ విధానంలో నిర్వహించబడతాయి. ఇకపై ప్రతి సంవత్సరం రెండు టెట్‌లు ఇన్‌సర్వీస్ టీచర్లకు, మరో రెండు సాధారణ అభ్యర్థులకు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే మొత్తంగా ఒకే ఏడాదిలో నాలుగు టెట్లు నిర్వహించనున్నారు..

# మాదిగల భూ, గృహ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

పీలేరు ప్రజాసీమ :

అన్నమయ్య జిల్లా పీలేరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)ను సోమవారం వీణూరా (మాదిగ దళ పోరాట సమితి) నాయకులు కలిసి మాదిగ ప్రజలు ఎదుర్కొంటున్న భూ, గృహ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పీలేరు మండలంలోని అనేక మాదిగ కుటుంబాలు భూములకు సంబంధించిన సమస్యలతో ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. రికార్డుల ప్రకారం తమ పేర్లపై భూములు ఉన్నప్పటికీ, కొందరు తప్పుడు రికార్డులు సృష్టించి వాటిని ఆక్రమిస్తున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. అలాగే కొన్ని ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో ఇప్పటికీ స్మశాన వాటికలు లేకపోవడం, అనేక నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేసి గృహ నిర్మాణానికి అవకాశం కల్పించాలని, ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి రక్షించి వాటిని ప్రభుత్వ అవసరాలు, పేదల ఇంటి స్థలాల కోసం వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసి ప్రజల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.వినతిని స్వీకరించిన ఆర్డీవో స్పందిస్తూ, తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వీణూరా రాష్ట్ర కోర్ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి జిల్లాల ఇన్‌చార్జి పురుషోత్తం, రవి, పీలేరు మండల అధ్యక్షుడు రామానుజులు, గౌరవ




అధ్యక్షుడు గుర్రప్ప, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సద్దుల రామచంద్రయ్యతో పాటు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మరొకరికి ప్రాణదానం






**భాకరాపేట హెచ్పిసిఎల్ సిబ్బంది**

సిద్ధవటం ప్రజా సీమ

కడప చెన్నై జాతీయ రహదారి హెచ్పీసీఎల్ ప్రైవేట్ ఆయిల్ కంపెనీలో హెచ్పీసీఎల్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి బాకరాపేట సమీపాన హెచ్పీసీఎల్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ కంపెనీలో సోమవారం హెచ్పిసిఎల్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా హెచ్పిసిఎల్ సిబ్బంది మాట్లాడుతూ రక్తదానం మహోన్నతమైన మానవతా సేవా అని ఒక యూనిట్ రక్తం పలువురు రోగులకు ప్రాణదాన గా నిలుస్తుందని ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానికి ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కడప రిమ్స్ వైద్య సిబ్బంది, హెచ్పిసిఎల్, కడప లైన్ ఇన్చార్జి గౌతం కుమార్, డిపో మేనేజర్ సతీష్ కుమార్, టెర్మినల్ సిబ్బంది పాల్గొన్నారు

# తంబళ్లపల్లె టిడిపి ఇంచార్జ్ నియామకంపై అభిప్రాయ సేకరణ

**- తిరుపతిలో నియోజకవర్గ పార్టీ శ్రేణులతో సమావేశం**

**- హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

మదనపల్లె (ప్రజా సీమ)

: తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎంపికపై పార్టీ శ్రేణులు,ముఖ్య నాయకులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయాలను మంత్రులు తీసుకున్నారు.సోమవారం తిరుపతిలో నియోజకవర్గం టిడిపి నాయకులు,కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు,యువనేత లోకేష్ ఆదేశాల మేరకు పార్టీ నేతల నుంచి అభిప్రాయ సేకరణ తీసుకుంటున్నామన్నారు.స్థానిక సంస్థల నేపథ్యంలో పార్టీ ఇన్చార్జిని నియమించాల్సిన ఆవశ్యకత నెలకొందన్నారు.గతంలో 2-3 సార్లు తంబళ్లపల్లె ఇన్చార్జి నియామకంపై చర్చలు జరిగినప్పటికీ ఓ కొలిక్కి రాలేదన్నారు.ఇన్చార్జి నియామకంలో ఎవరు అడ్డుపడుతున్నారు,ఎవరు బల ప్రదర్శనలకు దిగుతున్నారనే విషయంలో పార్టీ వద్ద స్పష్టమైన నివేదిక ఉందన్నారు.బలప్రదర్శనలతో ఉపయోగం లేదని,అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా భావించాలన్నారు.వ్యక్తిగతంగా మనందరికీ భిన్నాభిప్రాయాలు ఉండొచ్చని,మెజార్టీ నాయకులు,కార్యకర్తలు అభిప్రాయం ఆధారంగా అధిష్టానం తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టం చేశారు.స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులను సమాయత్తం



చేయాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.పార్టీ ముఖ్య నాయకులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి అభిప్రాయం తీసుకుంటామన్నారు. స్థానికంగా నాయకుల అభిప్రాయాలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు,ప్రధాన కార్యదర్శి పటాన్ ఖాదర్ ఖాన్ పాల్గొన్నారు.

# మాజీ సైనికులకు రద్దు చేసిన ఇంటిపట్టాలను పునరుద్దరించాలి

**- మదనపల్లెలోని సైనిక్ భవనాని అప్పగించాలి**

**- జిల్లా కలెక్టరుకి కంచర్ల శ్రీనివాసులు నాయుడు వినతి**

మదనపల్లె (ప్రజా సీమ) :

అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మాజీ సైనికులకు ఇచ్చిన సైనిక్ భవనాన్ని అప్పగించాలిని కోరుతూ సోమవారం పీజిఆర్ఎస్ నందు జిల్లా కలెక్టరుకి ఎపి రక్షణ దళాల రాష్ట్ర అధ్యక్షులు వెటరన్ కంచర్ల శ్రీనివాసులు నాయుడు వినతి పత్రం అందజేశారు.అదేవిధంగా వెంకప్ప కోటలో మాజీ సైనికులకు కేటాయించిన ఇంటి పట్టాలను యధావిధిగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.మాజీ సైనికులకు చెందిన సైనిక్ భవన్ విషయంలో ఎంతో డబ్బు వెచ్చించ్చి సుప్రీం కోర్ట్ వరకు మదనపల్లె మాజీ సైనిక సంఘం వెళ్ళిన విషయాన్ని,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చామన్నారు.1982లో మాజీ సైనికులకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో 6 సెంట్లు స్థలం మాజీ సైనికుల కొరకు కేటాయించడానికి అప్పటి సబ్ కలెక్టర్ నిర్ణయించిన ప్రభుత్వ అంచనా ధర ప్రకారం ట్రెజరీ ద్వారా డబ్బు చెల్లించామని,అప్పటి మా యూనియన్ ఆర్థిక పరిస్థితి సరిగా లేనందున నాయకులు కొన్ని షాప్ రూమ్లు లీజుకు ఇచ్చారని,ఇది నిబంధనల అత్రికమించమేనని తిరిగి రెవిన్యూ వారు స్వాధీనం చేసుకున్నారని గుర్తుచేశారు.గత 20 ఏళ్లుగా ఎన్నో వ్యయప్రయాసలతో సుప్రీం కోర్ట్ వరకు వెళ్ళామని,సుప్రీం కోర్టు మా మీద దయ తలచి చిత్తూరు జిల్లా కోర్ట్ లోక్ అదాలత్,ఇటు రెవిన్యూ వారికి మరియు మాజీ సైనికుల సంఘం మదనపల్లె ఇరుపక్షాలు రాజీ మార్గం చేసుకొనే అవకాశం ఇచ్చినందున జిల్లా కలెక్టర్ దయఉంచి మాకు,మాజీ సైనికుల సంఘానికి కేటా యించి న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేశారు.వెంకప్ప కోటలో 14 ఏళ్ళ క్రితం మా అనుభవంలో ఉన్న మాకు కేటాయించిన 60 ఇంటి పట్టాలను రద్దు చేయాలని,నోటీసులు ఇచ్చారు.మాకు జిఓ ప్రకారం 5ఎకరాలు ఇవ్వాలని ఉంది,మేము దేశానికి ప్రతి



కూలవాతావరణంలో ప్రాణాలు సైతం లెక్క చేయక సేవలు అందించిన మాజీ సైనికులమని,కావున ఇచ్చిన కుంట జాగా నివాస స్థలం వెనక్కి తీసుకోవడం న్యాయం అవుతుందా,పట్టాలు ఇచ్చిన రెవిన్యూ అధికారులే,14 ఏళ్ళ తరువాత ఇప్పుడు సరైన పద్ధతిలో ఇవ్వలేదని నోటీసు ఇవ్వడంపైన ఆవేదన వ్యక్తం చేస్తూ ఇచ్చిన పట్టాలు యధావిధిగా కొనసాగించాలని కోరారు.మదనపల్లెలో దాదాపు 600 మంది మాజీ సైనికులు ఉన్నారని కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎంవీ రమణ రెడ్డి,జనరల్ సెక్రటరీ వెంకట స్వామి,ట్రెజరర్ ప్రతాప్ రెడ్డి,నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# పుల్లంపేట ఎల్ సి రైల్వే గేట్ 98 బ్రిడ్జిని సందర్శించిన కడప ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి

### ఈ గేటు వద్ద తరచు ప్రమాదాల జరుగుతున్న నేపథ్యంలో పరిశీలన

రైల్వే కోడూరు (ప్రజా సీమ )

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట మండలం వద్ద ఎల్ సి రైల్వే గేట్ 98వద్ద నిర్మించిన రైల్వే బ్రిడ్జి వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయని సమాచారం అందుకున్న కడప ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు సోమవారం విచ్చేయడం జరిగింది. వీరితోపాటు వైసీపీ రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు, డి ఆర్ యు సి సి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి బ్రిడ్జి లో ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని ఎలా నివారించాలి అనేటువంటి పలు విషయాలను చర్చించుకుని ఇక్కడ జరుగుతున్నటువంటి ప్రమాదాలను నివారించడానికి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరతగతిన సమస్యకు పరిష్కారం పొందే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట వైసిపి కన్వీనర్ ముస్తాక్, పుల్లంపేట వైసీపీ బూత్ కమిటీ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు



# జూలై 14 నుంచి మిట్స్‌లో పీహెచ్.డీ ప్రవేశాలకు ఇంటర్వ్యూలు

### - యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ వెల్లడి

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్)లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పీహెచ్.డీ ప్రవేశాల ఇంటర్వ్యూలను జూలై 14 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిట్స్ డాట్ (మిట్స్ డాట్) జూలై 2026 పీహెచ్.డీ ప్రవేశ పరీక్షలో అర్హత సాధించి,ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులు నిర్ణీత తేదీ మరియు సమయానికి యూనివర్సిటీ ప్రాంగణంలో హాజరుకావాలని ఆయన సూచించారు. జూలై 14,2026 సివిల్ ఇంజినీరింగ్ ఉదయం 9 నుంచి 10 గంటల వరకు,మెకానికల్ ఇంజినీరింగ్ ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు,కంప్యూటర్ సైన్స్ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగతాయన్నారు. జులై 15న కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు,జూలై 16 మేనేజ్‌మెంట్ స్టడీస్ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఫిజిక్స్,కెమిస్ట్రీ,ఇంగ్లీష్ మరియు మ్యాథమెటిక్స్ మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు ఇంటర్వ్యూ సమయంలో సంబంధిత ఒరిజినల్ ధ్రువపత్రాలు,రెండు సెట్ల స్వీయ ధ్రువీకరణ జిరాక్స్ ప్రతులు మరియు ఐదు పాస్‌పోర్ట్ సైజు రంగు ఫొటోలు తప్పనిసరిగా తీసుకురావాలని రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్ తెలిపారు.




# వాల్మీకుల ఎస్టీ హోదా సాధనకై రాజీలేని పోరాటం

### - ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నేరవేర్చాలి

### - ఎన్టీఆర్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ

### - విఅర్ఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పొదల నరసింహులు

మదనపల్లె (ప్రజా సీమ) :

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని విఅర్ఎస్ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు ప్రకటించారు. సోమవారం మదనపల్లె పట్టణం కదిరి రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వాల్మీకి ఎస్టీ హోదా పునరుద్ధరణ కోసం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం అక్కడి నుండి శాంతియుత నిరసన ర్యాలీని ప్రారంభించి,బెంగళూరు బస్టాండు,టౌన్ బ్యాంక్ సర్కిల్,వాల్మీకి సర్కిల్ మీదుగా జిల్లా కలెక్టరేట్ వరకు ప్లేకార్డులు ,బ్యానర్లు,నినాదాలతో ఈ ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా వాల్మీకి రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు మాట్లాడుతూ వాల్మీకి బోయలు,వాల్మీకి యువత భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చి చిరకాల స్వప్నాన్ని సాకారం చేయాలని డిమాండ్ చేశారు. గడిచిన 5 దశాబ్దాలు గా వాల్మీకులను కేవలం ఎన్నికల సమయంలో ఓటు బ్యాంకుగా వాడుకొన్న నాయకులు,పార్టీలు హామీలను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. వాల్మీకుల ఎస్టీ హోదా పునరుద్ధరణ కోసం జాతిని మేల్కొల్పి కార్యోన్ముఖులను చేయడంతోపాటు ఎస్టి హోదాకు మద్దతు ఇచ్చే పార్టీలకు మాత్రమే తమ మద్దతును ప్రకటిస్తామని స్పష్టం చేశారు. లేనిపక్షంలో రానున్న ఎన్నికల్లో ఆయా పార్టీలు మూల్యం చెల్లించుకొక తప్పదని హెచ్చరించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ,ఏపీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నారా లోకేష్ బాబులు అధికారంలో కూర్చున్న వెంటనే వాల్మీకి ఎస్టీ హోదా పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు పూర్తయిన విషయాన్ని గుర్తు చేశారు. ఇప్పటికైనా వాల్మీకుల మనో భావాలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం పలువురు వాల్మీకి నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే ఓటు బ్యాంకుగా వాల్మీకులను గుర్తించే రాజకీయ పార్టీలు,నాయకులు గెలిచిన తరువాత మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీకి రెండేళ్లు పూర్తయిన దాన్ని అమలు చేయకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకి ఎస్టీ హోదా పునరుద్ధరణ జరిగే వరకు రాష్ట్ర,జాతీయ స్థాయిలో పోరాడటానికి వెనుకాడబోమని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో కర్నూలు నుంచి బివిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆంజనేయులు,విఆర్ఎస్ఎస్ నాయకులు పలమనేరు న్యాయవాది ఎల్.భాస్కర్,విఆర్ఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అద్దాల నాగరాజు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంపల గంగరాజు,వాల్మీకి సంఘం నాయకులు విష్ణు చైతన్య,నాగినేని గోవిందు,బొగ్గిటి కృష్ణమూర్తి,చెన్నం శ్రీరాములు,బొగ్గిటి గంగాధర్,చెట్టు చిన్నరెడ్డి,విఆర్ఎస్ఎస్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గౌరమ్మ,పట్టణ మహిళా అధ్యక్షురాలు టి.గాయత్రి,వాల్మీకి సంఘం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




# పెన్షనర్లకు డిఆర్ బకాయిలు సత్వరమే చెల్లించాలి

### - ఎపి స్టేట్ రిటైర్డ్ ప్రభుత్వ ఎంప్లాయిస్ అసోసియేషన్ వినతి

మదనపల్లె (ప్రజా సీమ) :

డిఆర్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ స్టేట రిటైర్డ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్మదనపల్లె అధ్యక్షులు రమణ,ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎన్.ముని గోపాల కృష్ణ,గౌరవ అధ్యక్షులు రెడ్డప్ప,కోశాధికారి తిమ్మయ్య,అసోసియేట్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు,ఆర్గనైజింగ్ సెక్రటరీ జగన్మోహన్,నాగ భూషణం,ఉపాధ్యక్షుడు మురళి,పుంగనూరు పెన్షన్ లీడర్ కేశవ రెడ్డి,టిఎస్ఏ కృష్ణమూర్తి,నారాయణ స్వామి,నారా వెంకటరమణ నాయుడు తదితరులు మదనపల్లె సబ్ ట్రెజరీ కార్యాలయంలో సబ్ ట్రెజరీ ఆఫీసర్ నరేష్ ను కలిసి రిటైర్డ్ పెన్షనర్లకు రావలసిన డిఆర్ నెస్ రిలీఫ్ బకాయిలు 30 నెలలవి వివిధ కారణాల వలన ఇంకా చాలా మంది పెన్షనర్లకు జమ కాలేదని తెలిపి వినతిపత్రం అంద జేశారు. గత మాసంలో ఈ విషయాన్ని ఉప ఖజానా అధికారుల దృష్టికి తీసుకువచ్చామని,అప్పుడు కొందరికి డిఆర్ బకాయిలు జమ కాగా,చాలామంది పెన్షనర్లకు ఇంకా జమ కాలేదన్నారు. కావున ఇంకా బకాయిలు చెల్లించని వారి వివరాలు తెలియ జేయాలని కోరారు. ఇకపై ప్రతి మాసము పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీస్ బేరర్లను కూడా ఆహ్వానించవలసిందిగా కోరారు. ఇంటీరియం రిలీఫ్ 30 శాతంను వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. పెన్షనర్స్ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,డి.ఆర్ బకాయిలు ఆలస్యం కావడం వలన తీవ్రంగా నష్ట పోతున్నామని పేర్కొన్నారు. ఏప్రిల్ 26లోపు ఇస్తామన్న 10 శాతం బకాయిలు చెల్లించలేదని,ఇప్పటికీ నాలుగు డియర్ నెస్ రిలీఫ్ బకాయిలు చెల్లించలేదన్నారు. బకాయిలు అన్ని సకాలంలో చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు.




# 20వ వార్డులో సర్ ప్రక్రియ విజవయవంతంగా పూర్తి

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి హర్షం

మదనపల్లె (ప్రజా సీమ) :

పట్టణంలోని 20వ వార్డులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సర్ ప్రోగ్రాం 100 శాతం పూర్తయినట్లు టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు పేర్కొన్నారు. సోమవారం వార్డులో కూటమి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ బాబు,మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా అదేశాల మేరకు 20వ వార్డు ప్రజలు,కార్యకర్తలు టిడిపి నాయకులు,బిఎల్వోలు,బిఎల్ఏలు అందరూ కలిసి ప్రతి ఇంటికి వెళ్లి ఏ న్యూమరేషన్ ఫామ్స్ పూర్తిచేయడంలో 100 శాతం విజయం సాధించారన్నారు. ఇందుకు సహకరించిన పార్టీ కార్యకర్తలు,నాయకులు,ప్రజలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 6వ క్లస్టర్ ఇంచార్జ్ తాజ్ బాషా,20 వార్డు అధ్యక్షులు శ్రీనివాసులు ఆచారి,టిడిపి నాయకులు రాజు,సంఘం రమేష్,విజ్జి,మురళి,శంకరయుగేంద్ర ఆచారి,శివ,కృష్ణమూర్తి,శ్రీనివాసులు ,సుకుమార్,నటరాజ,కార్తీక్,పవన్,గౌస్,పద్మబాయి,పద్మ,కల్పన,గాయత్రి,అమ్ములు తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి టిడిపి ఇన్చార్జి కలిసిన రాజు కుంట నరసింహ

### ఏడుకొండలవాడి జ్ఞాపికను అందించిన నాయకుడు

చిట్వేలి ప్రజాసేవ

తిరుపతి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గా నియమితులైన బేబీ శ్రీనివాస్, ను మర్యాదపూర్వకంగా సోమవారం, చిట్వేలి మండలానికి చెందిన టిడిపి యువ నాయకులు మాజీ సర్పంచ్ రాజు కుంట నరసింహ, మాజీ ఎంపీటీసీ శివప్రసాద్ రాజు, మాదాసు నరసింహ, కలిశారు. అనంతరం ఏడుకొండల వెంకటేశ్వర స్వామి, జ్ఞాపకం బేబీ శ్రీనివాస్ కు అందజేశారు. ఈ సందర్భంగా రాజు కుంట నరసింహ, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నాయకత్వంలో నూతనంగా బాధ్యతలు తీసుకున్న బేబీ శ్రీనివాస్, తిరుపతిలో మరింత పార్టీ బలోపేతానికి ఆయన నాయకత్వం అవసరమని అందరిని పలకరిస్తూ ప్రతి ఒక్కరిని కలుపుకొని పోయే తత్వం కలిగిన ఆయనకు ఆ ఏడుకొండలస్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి మండల టిడిపి జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబటి, ఆంబోతు రెండు ఒకటే. మదమెక్కి కొట్టుకుంటున్నావు..నీకొచ్చిన నొప్పేంటి .

### చిట్వేల్ మండలం జనసేన నాయకులు మాదాసు నరసింహ

చిట్వేలి ప్రజా సీమ



అమ్మకు బాగాలేకపోయినా, అనారోగ్యం వచ్చినా,హాస్పిటల్ కి వెళ్తే నీకు వచ్చిన నొప్పేంటి?కులం, మతం, ఆరోగ్యం, వ్యక్తిగత పరిస్థితులపై కూడా రాజకీయం చేస్తున్న మిమ్మల్ని ప్రజలు తరిమికొట్టినా ఇంకా బుద్ధి రాలేదు. ప్రభుత్వ విధానాల గురించి, అభివృద్ధి గురించి మాట్లాడే దమ్ము లేక ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలకు దిగుతున్నారు. అనారోగ్యంతో ఉన్నప్పటికీ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి లిశ్రీ పవన్ కళ్యాణ్ లి త్వరగా కోలుకుని, మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో కొనసాగాలని కోట్లాది మంది ప్రజలు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఇదే నోటి దురుసుతో మాట్లాడుతుంటే వైసీపీ నాయకులు మరింత రాజకీయ పతనాన్ని చవిచూస్తారు...

# బూతుల వారిగా పర్సంటేజ్ ను పరిశీలించిన వైయస్సార్సీపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు రామిరెడ్డి ధ్వజారెడ్డి.

### ఓటర్లు తమ ఓటు డిజిటలైజేషన్ చేసుకోవడానికి ఇంకా ఒక్కరోజే గడువు ఉంది.

రైల్వే కోడూరు ( ప్రజా సీమ ):



సర్ ప్రక్రియలో భాగంగా కోడూరు మండలంలోని అన్ని బూత్ లకు సంబంధించి ఎన్రోల్మెంట్ వివరాలు మరియు డబుల్ ఎంట్రీలు, మై గ్రేట్ వివరాలు మరియు చనిపోయిన ఓటర్ల వివరాలు ఆరా తీసి ఓటర్లు తమ ఓటును డిజిటలైజేషన్ చేసుకోవడానికి ఇక ఒక్కరోజు గడువు ఉందని తెలిపిన కోడూరు మండలం లిఎన్నికల ప్రత్యేక అధికారి శోభన్ బాబు, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి మరియు కోడూరు తహశీల్దార్ అమర్నాథ్ . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆర్వి రమణ, ఎంపీటీసీ నూక మహేశ్వర్ రెడ్డి, కొప్పుల శంకరయ్య, ప్రసాద్, బత్తల సుబ్రహ్మణ్యం , రమణ రెడ్డి, వినోద్ కన్న, మణి,కొప్పుల లోకేష్,లక్ష్మీపతి , మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు సందేహాలు వీడాలి..సర్ ప్రక్రియ సవ్యంగా జరుగుతుంది.

### ఎలక్షన్ పిఆర్డిఏ శోభన్ బాబు.

రైల్వే కోడూరు ( ప్రజా సీమ ):

తిరుపతి జిల్లా రైల్వే కోడూరు మండలం తహసిల్దార్ కార్యాలయం నందు ఎన్నికల పిఆర్ డిఏ శోభన్ బాబు సర్ ప్రక్రియపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కే అమర్నాథ్ సమక్షంలో, బిఎల్ఏ లతో శోభన్ బాబు మాట్లాడుతూ జులై 14 సాయంత్రం వరకు పేర్లు నమోదుకు సమయం ఉందని ఓటర్లు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు ఓటర్ల విషయంలో ఏవైనా పొరబాట్లు ఉంటే ఓటర్ల ముసాయిదా జాబితా ఏర్పాటు సమయంలో సరిచేసుకునేందుకు అవకాశం ఉంటుందని అయన అన్నారు . విదేశాలకు వలస వెళ్లిన ఓటర్లను జాబితా నుంచి తొలగించబడరని. సర్ ప్రక్రియ ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా సజావుగా జరిగిందని తెలిపారు. అన్ని పార్టీల బిఎల్ఏలు సర్ ప్రక్రియలో పూర్తిగా సహకరించారని అయన తెలిపారు.



ప్రజాసీమ

## ఎస్ఐఆర్ గడువు మరికొన్ని రోజులు పొడిగించాలి

### - కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ నాయకుల వినతి

మదనపల్లె (ప్రజా సీమ) :

సిపిఐ మదనపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ ప్రక్రియ గడువు మూడు నెలలు పొడిగించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని జూన్ 15వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారని, జూలై 14 నాటికి ఆ గడువు పూర్తవుతుందని,ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ 58 శాతం మాత్రమే పూర్తయిందని 42 శాతం పెండింగ్ ఉందని లెక్కలు చెబుతున్నాయన్నారు.ఈ నేపథ్యంలో ఎస్ఐఆర్ గడువు పెంచకపోతే దాదాపు 42 శాతం ప్రజలు తమ ఓటు హక్కును కోల్పోతారని దీన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 42 శాతం మంది ప్రజలు ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ పెండింగులో ఉన్న కారణంగా ప్రభుత్వం ఈ గడువును మరో మూడు నెలలు పాటు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నిమ్మనపల్లి మండల కార్యదర్శి నరేష్,మదనపల్లి పట్టణ కార్యదర్శి మాధవ్ కుమార్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## మానవ సేవే మాధవ సేవ

హైదరాబాద్( ప్రజా సీమ):

మానవ సేవే మాధవ సేవగా విద్యార్థినీ విద్యార్థులే దేశ భవిష్యత్తుగా పేద, బడుగు, బలహీన, దళిత, మైనార్టీ వర్గాలతో పాటు సమసమాజాభివృద్ధి లక్ష్యంగాప్రజా సేవే పరమావధిగా, అకుంఠిత దీక్షతో సేవలందిస్తున్న ప్రజా సేవా సమితి గౌరవ సలహాదారు సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు, కార్యవర్గ సభ్యులు బండి రాజేష్ కుమార్ రెడ్డి, సాగి సత్య సీతా రామరాజు, సుభాష్, సీనియర్ పాత్రికేయుడు విజయ్ కుమార్ రెడ్డి, ఈశ్వర్ రావు, శివ శంకర రావు ఆధ్వర్యంలో సోమవారం మణికొండ ఎంప్లాయిస్ కాలనీలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సమితికి సంఘ సేవకుడు మాదిరెడ్డి పెంటా రెడ్డి, బీజేపీ మణికొండ శాఖ అధ్యక్షుడు కంకణాల శివ రామరెడ్డి, సంఘ సంస్కర్త, ఆమ్ ఆద్మీ ఫోరమ్ చైర్మన్ మాసూద్ మొహమ్మద్, ఎమ్ ఆర్ పి ఎస్ నాయకుడు కుమ్మరి సత్యనారాయణ, షేక్ పెట్ మిత్ర బృందం సభ్యులు రేణికుంట భాస్కర్, సుధా రామకృష్ణ, సాయి, విష్ణు, విద్యావేత్తలు, మానవతావాదులు మహమ్మద్ ఇక్బాల్, షాకిర్ ఆలీ, మరియాల మల్లేష్గ మనోహర్ రామారావు, వెంకట్ రెడ్డి, బబ్లూ హర్షా రెడ్డి , పాఠశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.



## ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలి

### - అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశం

మదనపల్లె (ప్రజా సీమ) :

ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ అధికారులు చొరవ చూపాలని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశించారు.సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుండి ఆయన అర్జీలను స్వీకరించారు.వీటిలో భూ వివాదాలు(26),ఆర్థిక(14),పరిపాలన(14), కుటుంబ(5),మోసం(3),ఘర్షణలు(2),న్యూసెన్స్(2),సైబర్(1) సమస్యలు ఉన్నాయి.భూకబ్జాలు,వడ్డీ వ్యాపారుల వేధింపులు,సైబర్ నేరాలపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని,సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ఈ ఫిర్యాదులపై విచారణ వేగంగా పూర్తిచేసి,నివేదికలను వెంటనే జిల్లా ప్రధాన కార్యాలయానికి పంపాలని ఎస్పీ ఆదేశించారు.



# గేట్లెత్తేసారోచ్..!

**జీతాలు సరిపోలేదేమో పాపం,,,**

**శాఖలతో పని లేకుండా అన్నిచోట్ల అదే పని,,,**

- ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాలంటే హడలిపోతున్న ప్రజలు,,,
- ప్రజలను టార్గెట్ చేసిన పోలీస్, రెవెన్యూ శాఖ,,,
- ఫ్రెండ్లీ పోలీసు లేదు, ప్రజలకు రెవిన్యూ శాఖ సేవలు లేవు,,
- ఏమి కావాలన్నా చేయి తడపాల్సిందేనా,,

**క్యాష్ తో పాటు ఆన్లైన్ పేమెంట్ లకు అనుమతి,,,**




ఏపీ బ్యూరో (ప్రజా సీమ)

ఆ శాఖలలో గేట్లెత్తేసారోచ్ అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అది ఎంతలా అంటే నిబంధనల మీద పనిచేయాలన్నా లేక నిబంధనలకు విరుద్ధంగా కాపాడాలన్న చేయి తడపాల్సిందే. ముఖ్యంగా పోలీసు, రెవెన్యూ శాఖలో పరిస్థితి మరి దారుణంగా ఉందనే విషయం ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఇక్కడ అడుగు పెట్టాలంటే ముందుగా జేబులను నింపుకొని వెళ్లాల్సిన పరిస్థితి. క్రింది స్థాయి ఉద్యోగం నుండి పై స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరూ నిర్మొహమాటంగా వసూళ్లు చేస్తుండడంతో ఏ పనికి వెళ్లిన పని కంటే పంపకాలే ఎక్కువ అవుతున్నాయని ప్రజలు బహిరంగంగా విమర్శలు చేస్తుండడం చూస్తుంటే ఈ శాఖల పనితీరు ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అందరూ అధికారులు అలా లేకపోయినా వారి పేరు చెప్పి కూడా ఆయా శాఖల్లో



పని చేస్తున్నవారు భారీగానే పరిస్థితిని బట్టి విషయాన్ని బట్టి అక్కడికి వచ్చే వారి ఆర్థిక స్తోమతను బట్టి రేట్లు నిర్ణయించి వసూళ్లు చేయడం చూస్తుంటే పాపం ఆయా శాఖల అధికారులకు జీతాలు ప్రభుత్వం ఇస్తుందో లేదో అనే అనుమానాలు కలిగే అంతగా వీరి వ్యవహారాలు కొనసాగుతున్నాయి. మరి ఇంతలా జరుగుతున్న ఈ వ్యవహారాలపై ఉన్నతాధికారులు కూడా దృష్టి సారించకపోవడం తో కొందరి అధికారుల వ్యవహారం ఈ రెండు శాఖల లో జరుగుతున్న అవినీతి ప్రభుత్వానికి తీవ్ర చెడ్డ పేరు వచ్చేలా పరిస్థితి తయారయింది.

**ఆన్లైన్ పేమెంట్లు కూడా అనుమతి ఉంది,,,**

ఈ రెండు శాఖలతో పాటు మిగిలిన శాఖలో కూడా అవినీతి భారీగానే ఉన్నా ఈ శాఖలో మాత్రం ఆఫ్లైన్ పేమెంట్ లతోపాటు ఆన్లైన్ పేమెంట్లు కూడా అనుమతించడం, ఎంతో ధైర్యంగా మనల్ని ఎవడ్రా ఆపేది అన్నట్లు చేస్తున్న తప్పును కూడా డిజిటల్ రూపంలో చేస్తుండడం, ఎవరన్నా ప్రశ్నిస్తే వారికి చుక్కలు చూపిస్తుండడంతో వీరితో మనకెందుకు గోల అని లోలోపలే తిట్టుకుంటూ వారు అడిగిన కాడికి అందించేందుకు అప్పోసప్పో చేసి లంచాలను డిజిటల్ రూపంలో అందజేస్తున్నారు. లంచాలు ఇవ్వడం తప్పే అయినా కూడా దిక్కులేని పరిస్థితుల్లో తమ పని కావాలంటే లంచం ద్వారానే ముందుకు వెళ్లవలసిన పరిస్థితి ఉండడంతో ప్రజలు కూడా ఆ దిశగానే విధి లేని పరిస్థితుల్లో ప్రజలు కూడా సర్దుకోవాల్సిన పరిస్థితి. మరి క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు అదే దారిలో వెళ్తున్న అధికారులకు ఎటువంటి అడ్డు అదుపు లేకపోవడంతో రోజురోజుకి ప్రభుత్వ కార్యాలయాలలో ఆన్లైన్ ఆఫ్లైన్ పేమెంట్ ల ద్వారా లక్షలాది రూపాయలు లంచాల రూపంలోనే చేతులు మారుతున్నాయని ఆరోపణ వినిపిస్తున్నాయి. మరి ఈ వ్యవహారం ముదిరితే అది ప్రభుత్వానికి ఎంత చెడ్డ పేరో, భవిష్యత్తులో ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందో, ప్రజలలో వచ్చే అసంతృప్తి ఎలాంటి ఫలితాలు ఇస్తాయో తెలియదు కానీ ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ వ్యవహారాలను ఎంత మేర తగ్గిస్తే అంత మంచిదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరి చూడాలి ఇప్పటికైనా జీతాలతో పాటు జీతాలకు 10 రెట్లు ఎక్కువ సంపాదిస్తున్న అధికారులపై ఏసీబీ దృష్టి పెడుతుందో లేక ఫిర్యాదులు చేస్తేనే తాము వెళ్తామని వేచి చూస్తుందో,,

## ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ

### పనులను ప్రారంభించిన చంద్రబాబు

### గత వైసిపి బ్యారేజీని నిర్లక్ష్యం చేసిందని విమర్శ

(ప్రజా సీమ)

మూడు జిల్లాల పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు సోమవారం రాజమహేంద్రవరం చేరుకున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల పునరుద్ధరణ పనులను చంద్రబాబు ప్రారంభించారు. పునరుద్ధరణ పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. 2014-19 మధ్య కాలంలో ధవళేశ్వరం బ్యారేజీకి 58 కొత్త గేట్లను అప్పటి తెదేపా ప్రభుత్వం అమర్చింది. ఇప్పుడు సీడబ్ల్యూసీ సూచనల మేరకు మిగిలిన 117 గేట్లకు కొత్త గేట్లను అమర్చే పనులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో సీఎం మాట్లాడారు. వచ్చే ఏడాది జూన్ నెల నాటికి కొత్త గేట్ల బిగింపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. గోదావరి పుష్కరాల నాటికి సిద్ధం చేస్తామని అధికారులు తెలిపారు. బ్యారేజీని గొడ్డలి పార్టీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. కాటన్ బ్యారేజీ గేట్లను మార్చలేదని.. కొట్టుకుపోయినా పట్టించుకోలేదంటూ వైసీపీపై మండిపడ్డారు. గోదావరి పుష్కరాలకు ముందే బ్యారేజీ గేట్లను పునరుద్ధరణ చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టులో 72 శాతం పనులను పూర్తి చేశామని.. టీడీపీ అధికారంలో ఉండి ఉంటే 2021 నాటికే పోలవరం పూర్తయ్యేదని సీఎం తెలిపారు. వచ్చే ఏడాది గోదావరి పుష్కరాలు రాబోతున్నా యన్నారు. పుష్కరాలకు ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తామని వెల్లడించారు. రెండేళ్లలో సాగునీటి కోసం రూ.24వేల కోట్లు ఖర్చు చేశామని.. తుంగభద్ర గేట్లు కొట్టుకుపోతే మరమ్మతులు చేశామని చెప్పుకొచ్చారు. పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యానికి 24 గంటల్లో డబ్బులు జమ చేశామన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అభిమానులు ఎక్కువని అన్నారు. పవన్ భుజానికి శస్త్ర చికిత్స జరిగిందని.. ముంబై వెళ్లి ఆయనను పరామర్శించినట్లు తెలిపారు. ఆరోగ్యం కుదుటపడ్డాకే విధుల్లోకి రావాలని పవన్‌కు చెప్పానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## సింగరాయకొండలో మంత్రుల పర్యటన

### - బాలికల పాఠశాల నిర్మాణానికి స్థల పరిశీలన

### - బాలికల విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్న - మంత్రి సవిత

(ప్రజా సీమ)

ప్రకాశం జిల్లా సింగరాయకొండలో మంత్రులు డీఎస్‌బీవీ స్వామి, సవిత పర్యటించారు. రూ.60 లక్షలతో నిర్మించిన ఎస్టీ కాలనీ అప్రోచ్ రోడ్డును ప్రారంభించారు. జ్యోతిబాపూలే బాలికల పాఠశాల నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి డీఎస్‌బీవీ స్వామి మాట్లాడారు. బాలికల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. బీసీ విద్యార్థుల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత వ్యాఖ్యానించారు. సన్నబియ్యంతో రుచికరమైన భోజనం అందిస్తున్నామని పేర్కొన్నారు. డైట్ ఛార్జీల బిల్లులు 10 శాతం పెంచబోతున్నామని తెలిపారు. బీసీ బిడ్డలకు రుచికరమైన, కడుపు నిండేలా భోజనం అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థులు అత్యున్నత స్థానాల్లో నిలవాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని ఉద్ఘాటించారు. బీసీ గురుకులాలను స్థాపించిన ఘనత దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావుది అని తెలిపారు. సీఎం చంద్రబాబు వందలాది బీసీ గురుకులాలను ఏర్పాటు చేశారని ప్రస్తావించారు. సమాజం నుంచి పేదరికాన్ని పారదోలాలని సీఎం చంద్రబాబు పీ 4 విధానం తీసుకువచ్చారని పేర్కొన్నారు. మన చుట్టు పక్కల ఉన్న పేదల కోసం ధనవంతులు ఎంతో కొంత సాయం చేయాలనే సదుద్దేశంతో పీ 4 విధానాన్ని సీఎం చంద్రబాబు అమలు చేస్తున్నారని ప్రస్తావించారు. కార్పొరేట్ విద్యాసంస్థల కంటే ఎంజేపీ సీట్లకే డిమాండ్ ఎక్కువగా ఉందని వెల్లడించారు. పదోతరగతి, ఇంటర్‌లో ఎంజేపీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని మంత్రి సవిత ప్రశంసించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫొటోతో కూడిన విద్యామిత్ర కిట్లను అందజేస్తున్నామని తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీసుకొస్తున్న సంస్కరణల ఫలితంగా పదోతరగతి, ఇంటర్‌లో గతంలో ఎన్నడూలేనివిధంగా ఈ ఏడాది ఫలితాలు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం ఏపీలో 109 గురుకులాలు ఉండగా, ఈ ఏడాది కొత్తగా మరో 10 గురుకులాలను ప్రారంభించామని చెప్పుకొచ్చారు.

ప్రజాసీమ

# ఎన్యూమరేషన్ ప్రక్రియలో డిజిటలైజేషన్ 100 శాతం పూర్తి

## సత్యవేడు నియోజకవర్గ ఎలక్టోరల్ రిటర్నింగ్ అధికారి రోజ్ మండ్.

(ప్రజా సీమ)

సత్యవేడు నియోజవర్గంలో గత నెల రోజులుగా కొనసాగుతున్న ఎన్యూమరేషన్ పక్రియలో సేకరించిన వివరాలు సంబంధించి డిజిటలైజేషన్ 100 శాతం పూర్తయినట్టు నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిటర్నింగ్ అధికారి రోజ్ మండ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాల యంలో తహసిల్దారు శివప్రసాద్ ఆధ్వర్యం లో ఎన్యూమరేషన్,ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ వంటి పలు అంశాలపై వివిధ రాజకీయ పక్ష నేతలతో ఆమె సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఈఆర్ఓ రోజ్ మండ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్య క్రమం లో భాగంగా చేపట్టిన డోర్ టు డోర్ ఎన్యూమరేషన్ ప్రక్రియ జూలై 14 తేదీతో పూర్తవుతుందని తెలిపారు. ఇప్పటికే సేకరిం చిన వివరాలను వేగంగా డిజిట లైజేషన్ చేయడం కూడా జరిగిందన్నారు. నియోజకవర్గంలో



216,102 ఓటర్లు జాబితాలో ఉన్నారన్నారు.ఇందులో 8223 మంది మృతిచెందినట్టు గుర్తించామన్నారు. మరో 2363 మంది డబ్బులు ఎంట్రీ నమోదు అయినట్టు పేర్కొన్నారు.8322 మంది ఓటర్లు పర్మినెంట్ మైగ్రేషన్ కింద గుర్తించామన్నారు. మరో 3832 మంది ఓటర్లకు సంబంధించి ఆధారాలు లేవన్నారు. దీంతోపాటు 229 మంది ఇతరులు ఉన్నారన్నారు.ఇందులో భాగంగా సత్యవేడు మండలానికి సంబంధించి 38679 మంది ఓటర్లకు గాను 33300 ఓట్లకు సంబంధించి డిజిటలైజేషన్ పూర్తయిందన్నారు. 1580 మృతి చెందిన, 311 డబుల్ ఎంట్రీ,2121 పర్మినెంట్ మైగ్రేషన్ తొలగిస్తామన్నారు. 2002 ఓటర్ల జాబితాతో లింకేజీ లేని వారి పేర్లు కూడా తొలగించబడవని, అవి జూలై 21న ప్రచురించే ముసాయిదా (డ్రాఫ్ట్) ఓటర్ల జాబితాలో పొందుపరుస్తామని తెలిపారు.

అనంతరం సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసి,భారత ఎన్నికల సంఘం సూచించిన 12 రకాల గుర్తింపు పత్రాలలో ఏదో ఒకటి సమర్పిస్తే ఓటు హక్కు కల్పిస్తామన్నారు.సమర్పించిన పత్రాల పరిశీలన అనంతరం వారి పేర్లను తుది ఓటర్ల జాబితాలో ఖరారు చేస్తా మన్నారు. అయితే జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు క్లెయిమ్స్,అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉంటుందని ఆమె వివరించారు. ఈ కాలంలో కొత్తగా ఓటు నమోదు చేసుకోవాలనుకునే వారు ఫారం-6 ద్వారా దరఖాస్తు చేసు కోవచ్చని,అదే విధంగా చిరునామా మార్పు, ఇతర వివ రాల సవరణ కోసం ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసు కోవచ్చన్నారు. ఈ సమావేశంలో ఆర్ఐ నరేందర్ రెడ్డి,డేటా ఎంట్రీ ఆపరేటర్ మాధురి,టిడిపి నాయకులు శివయ్య శెట్టి,దిలీప్, వైఎస్ఆర్పిపి పలని,సిపిఎం పార్టీ రమేష్,బిజెపి నాయకుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ ఎన్నికల వ్యవస్థ ఆదర్శనీయమైనది

## -కోలా ఆనంద్,మిన్నల్ రవి

(ప్రజా సీమ)

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా గుర్తింపబడిన మన భారతదేశంలో ఉన్న అన్ని రాజ్యాంగ వ్యవస్థలలో భారతీయ ఎన్నికల వ్యవస్థ యొక్క పనితీరు ప్రపంచ దేశాలకు ఆదర్శనీయమైనది అని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి కొనియాడారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం' లో భాగంగా ఈరోజు శ్రీకాళహస్తి పట్టణం, జయరాంరావు వీధి సచివాలయం లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పాల్గొని, జూన్ 15 వ తేదీ నుండి ప్రారంభమైన ఓటరు వివరాల సేకరణ సమాచారాన్ని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో బూత్ స్థాయి అధికారుల ద్వారా తెలుసుకోవడం జరిగింది.తమ ఓటు హక్కును కొనసాగించుకోవడానికి బిఎల్ఓ ఇచ్చిన ఎన్యూమరేషన్ ఫారమ్ లో ప్రతీ ఓటరు తమ వివరాలు నింపి,నిర్దేశిత సమయంలోగా బిఎల్ఓ లకు సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, 50,52 బూత్ ల తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు తుపాకుల ప్రసాద్,గాజుల భగత్, భరత్,గణేష్, బిఎల్ఓ లు పద్మనాభ రెడ్డి, ఫర్హానా తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమంతో పాటుగా రైతు కుటుంబం కళ్లలో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం.

## చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని.

## కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వమని మరోసారి రుజువుచేసింది ఎమ్మెల్యే.





పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పచ్చిపాలపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన గోదామును ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని. కార్యక్రమానికి విచ్చేసిన డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యే పులివర్తి నాని కి ఘన స్వాగతం పలికిన కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు. స్థానిక నాయకులతో కలిసి డిసిసిబి చైర్మన్ ఎమ్మెల్యే చేతులమీదుగా గోదామును ప్రారంభించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.రైతులకు బహుళ ప్రయోజన సౌకర్యంగా ఉండేందుకుగాను ప్రభుత్వం ఈ గోదామును 40 లక్షల రూపాయల ఎస్.ఆర్.ఎస్. ద నాబార్డ్ నిధులతో నిర్మించింది.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేవరకు వారి పంటను భద్రపరుచుకోవడం కోసం ఈ గోదామును వినియోగించుకోవచ్చు .ఈ గోదాముకు కరెంటు, కాంపౌండ్ వాల్ తో పాటుగా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం ఎమ్మెల్యే పులివర్తి నాని.ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మార్వాడి సంఘాలుగా మార్చి వాడుకున్న ఘనత వైసీపీ నాయకులకు దక్కుతుందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. సోమవారం పాకాల మండలం దామలచెరువు పంచాయతీ పచ్చిపాలపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన గోదాము ప్రారంభోత్సవ కార్యక్రమానికి డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారికి రైతులు నాయకులు ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులతో కలిసి డిసిసిబి చైర్మన్ మరియు ఎమ్మెల్యే చేతుల మీదుగా గోదామును ప్రారంభించారు. గోదాంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల బహుళ ప్రయోజన సౌకర్యార్థం ఈ గోదామును 40 లక్షల ఎస్ఎస్ఆర్ ద నాబార్డ్ నిధులతో నిర్మించినట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వచ్చేవరకు ఈ గోదాముల్లో వారి పంటలను భద్రపరచుకోవచ్చని తెలిపారు. గోదాము కావలసిన మౌలిక వసతులు కరెంటు కాంపౌండ్ వాల్ తో పాటుగా మరిన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి వీలైంత త్వరగా నిర్మిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఆర్డీవో రామ్ మోహన్ అధ్యక్షతన ఎస్ఐఆర్.

(ప్రజా సీమ) .

తిరుపతి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో రామ్ మోహన్ అధ్యక్షతన ఎస్ఐఆర్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశానికి తెలుగుదేశం పార్టీ తరఫున పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు.చంద్రగిరి నియోజకవర్గంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అమలులో ఉన్న లోపాలను ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో తలెత్తుతున్న సందేహాలు, సమస్యలపై ఆర్డీవో తో సుధా రెడ్డి చర్చించారు.బి.ఎల్.ఓ. లు ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని పులివర్తి సుధా రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో ఆరు మండలాల తహసీల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# బి ఎల్ ఓ లు బిఎల్ఏ లతో ప్రత్యేక సమావేశం.

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు.

(ప్రజా సీమ)

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు బిఎల్ఓ లను ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పై సోమవారం ఆర్ సి రోడ్డు 1 మరియు 2 వ వార్డు సచివాలయం నందు తిరుపతి నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవితో కలసి బిఎల్ఓ లు బిఎల్ఎ లతో జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి పట్టణం 16వ వార్డు ఆర్ సి రోడ్డు నందు గల 1 మరియు 2 వ వార్డు సచివాలయాల పరిధిలోగల 156, 157, 158, 159 పోలింగ్ స్టేషన్ లకు సంబంధించిన బి ఎల్ ఓ, బి ఎల్ ఏ లతో సమీక్షా సమావేశం నిర్వహించి ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ డోర్ టు డోర్ ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిపై బిఎల్వోలతో సమీక్ష నిర్వహించారు. ఎన్నిమరేషన్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని బిఎల్ఓ లను ఆదేశించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియ నిర్వహణ పై బిఎల్ఓ లతో మాట్లాడగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు.



# శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి ఆలయంలో హుండీ లెక్కింపు.

(ప్రజా సీమ) .

శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి పరాకామణి హుండీ లెక్కింపు నిర్వహించారు. 110 రోజులకు గాను రూ"65,52,151/-లు నగదు, బంగారం :0-062-020 మీ.గ్రా వెండి:-0-150-050 మీ.గ్రా మరియు విదేశీ కరెన్సీ:- యూఎస్ఏ డాలర్స్-90, కెనడా -5, అరబ్ ధీరామ్స్-10 ఆదాయం చేకూరినది. ఈ కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది, మెప్మా సభ్యులు, రామలింగ చౌడేశ్వరి దేవి మహిళా సేవా సమితి సభ్యులు మరియు శ్రీ చెంగాలమ్మ పరమేశ్వరి భక్త బృందం, విశ్రాంతి బ్యాంకు ఉద్యోగులు మరియు తిరుపతి గ్రూప్ దేవస్థానములు, కార్యనిర్వాహణాధికారి, ఇ.మునిశేఖర్ పర్యవేక్షణలో, సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి బి. ప్రసన్నలక్ష్మీ సమక్షంలో లెక్కింపు పూర్తి చేయుట జరిగినది.




# మొలకలపూడి చెరువు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని మహిళ మృతి

(ప్రజా సీమ)

మండలంలోని మొలకలపూడి చెరువు సమీపంలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది.స్థానికుల కథనం ప్రకారం,నాయుడుపేటకు చెందిన ఇద్దరు యువకులు మద్యం మత్తులో ద్విచక్ర వాహనంపై నాయుడుపేట నుంచి మల్లం వైపు వస్తుండగా, ఎదురుగా వెళ్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో మరో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మహిళ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలు చిట్టమూరు మండలంలోని ఎల్లసిరి గ్రామానికి చెందిన మహిళగా స్థానికులు గుర్తించారని సమాచారం.ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

(ప్రజా సీమ) : చంద్రగిరి.

చంద్రగిరి మండలం మూలపల్లి అడవిలో వివాహిత కుమారి (36) అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. భర్త రాజేంద్రతో కలిసి ఆమె అక్కడ పశువులను పోషిస్తూ జీవనం సాగిస్తోంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఇది హత్యా లేక ఆత్మహత్యా అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రజాసీమ

# మళ్లీ బిజీగా మారిన నటి లయ

## వదలను సినిమా 17న విడుదల



అందాల నటి లయ 'భద్రం కొడుకో' చిత్రంతో బాలనటిగా తెలుగు సినిమా రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత 'స్వయంవరం'తో హీరోయిన్ గా ఎదిగింది. ఫస్ట్ ఇన్నింగ్స్ లో పలు అర్థవంతమైన చిత్రాలలో నటించిన లయ... ఉత్తమ నటిగా నంది అవార్డులు అందుకుంది. అయితే ఆ తర్వాత వివాహానంతరం అమెరికాకు వెళ్ళిపోవడంతో కొన్నేళ్ళు నటనకు దూరంగా ఉంది. ఆ మధ్య రవితేజ 'అమర్ అక్బర్ ఆంథోని' మూవీలో తన కూతురుతో కలిసి మెరుపులా మెరిసన లయ... గత యేడాది 'తమ్ముడు' సినిమాతో రీ-ఎంట్రీ ఇచ్చింది. నితిన్ హీరోగా నటించిన ఆ సినిమా లయ అక్కగా నటించింది. కానీ ఆ సినిమా నిరాశ పర్చింది. ఆ తర్వాత తనకు బాగా కలిసి వచ్చిన శివాజీ సరసన లయ 'సంప్రదాయని సుప్పిని సుద్దపూసని' చిత్రంలో నాయికగా నటించింది. కానీ సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. గతంలో జగపతిబాబు సరసన 'మనోహరం'లో నటించి మంచి పేరు తెచ్చుకున్న లయ ఇప్పుడు మరోసారి ఆయనతోనే 'వదలా' చిత్రంలో చేస్తోంది. హృతికా శ్రీనివాస్ కీలక పాత్ర పోషించిన 'వదలా' హారర్ నేపథ్యంలో తెరకెక్కిన ఫ్యామిలీ డ్రామా. ఈ సినిమాను ఆకెళ్ళ వి కృష్ణ తెరకెక్కించాడు. మూడు వారాల క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమాకు మరింత మెరుగులద్ది జూలై 17న విడుదల చేస్తున్నట్టు జగపతి బాబు తెలిపారు. విశేషం ఏమంటే... గతంలో శ్రీకాంత్ సరసన పలు చిత్రాలలో నటించిన లయ ఇప్పుడు 'మిస్టర్ మిడిల్ క్లాస్'మూవీలో హీరోయిన్ గా నటించింది. ఇందులో రాజేంద్ర ప్రసాద్ వేంకటేశ్వర స్వామిగా నటిస్తున్నారు. ఈ సోషియో ఫాంటసీ మూవీని జి. నాగేశ్వరరెడ్డి డైరెక్ట్ చేశారు. ఈ సినిమా కూడా జూలై 17నే రాబోతోంది. ఇలా సెకండ్ ఇన్నింగ్స్‌లో లయ హీరోయిన్ గా నటించిన రెండు సినిమాలు ఒకే రోజు రావడం కాకతాళీయం.ఇదే విషయాన్ని 'వదలా' చిత్ర నిర్మాతల్లో ఒకరైన తమ్మారెడ్డి భరద్వాజ దగ్గర ప్రస్తావించినప్పుడు ఆయన చాలా స్పోర్టివ్‌గా ఈ అంశాన్ని తీసుకున్నారు. 'ప్రతి వారం ఐదారు సినిమాలు వస్తూనే ఉంటాయి. అందులో బాగున్న సినిమాలను ప్రేక్షకులు ఆదరిస్తూ ఉంటారు. లయ నటించిన రెండు సినిమాలు ఒకే రోజు రావడం తప్పేమీ కాదు. నిర్మాతలం ఎవరి వీలును బట్టి వాళ్ళం సినిమాలు రిలీజ్ చేస్తుంటాం. ఏ సినిమా బాగుంటే అది ఆడుతుంది... అంతే!' అని అన్నారు. ఈ వీకెండ్‌లో ఎనిమిది చిత్రాలు విడుదల అవుతుండగా, అందులో లయవి రెండు సినిమాలు. మరి వీటిల్లో ఏయే సినిమాలు ప్రేక్షకాదరణ పొందుతాయో చూడాలి.

# 24న సందడి చేయనున్న 'జన నాయగన్'

ఓవర్‌సీస్‌లో అన్‌కట్ వర్షన్ విడుదల




ఏడు నెలల నిరీక్షణకు చెక్ పెడుతూ.. 'జన నాయగన్' జులై 24న సందడి చేయనుంది. విజయ్ కథానాయకుడిగా తెరకెక్కిన ఈ సినిమాకు సెన్సార్ బోర్డు పలు సూచనలు చేసిన విషయం తెలిసిందే. బోర్డు చెప్పిన మార్పులను చేసి చిత్రబృంఈ సినిమా్ విజయ్‌గా మారనుంది. హెతమిళగ వెట్రి కళగం' ప్రస్తావన ఉన్న డైలాగ్‌లను తొలగించడంతో పాటు కొన్ని పదాలను మ్యూట్ చేయాలని.. మరికొన్ని సన్నివేశాలను పూర్తిగా తొలగించాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో త్వరలోనే దీని రిలీజ్ ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# మహేశ్‌బాబు కుటుంబంలో పెళ్లి సందడి

## కొరియన్ అమ్మాయితో సిద్ధార్థ్ గల్లా నిశ్చితార్థం

సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు సిద్దార్థ్ గల్లా త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. కొరియాకు చెందిన యువతి హాయిన్ (జిన్నీ)తో ప్రేమలో ఉన్న సిద్దార్థ్, కుటుంబ సభ్యుల సమక్షంలో ఆదివారం ఘనంగా నిశ్చితార్థం చేసుకున్నారు. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఈ శుభకార్యానికి మహేష్ బాబు కుటుంబ సభ్యులు, సన్నిహిత బంధువులు హాజరై సందడి చేశారు. మహేష్ బాబు సతీమణి నమ్రత శిరోద్కర్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఎంగేజ్‌మెంట్ వేడుకకు సంబంధించిన ప్రత్యేక ఫొటోలను షేర్ చేస్తూ కాబోయే వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. దీంతో ఈ ఫొటోలు అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఫొటోల్లో నమ్రతతో పాటు మహేష్ బాబు సోదరీమణులు, కుటుంబ సభ్యులు కనిపించారు. ముఖ్యంగా మహేష్ అన్న దివంగత రమేష్ బాబు కుమార్తె భారతి కూడా ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చాలా అరుదుగా పబ్లిక్‌లో కనిపించే భారతి ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో అభిమానులు ఆమె ఫొటోలను సోషల్ మీడియాలో విస్తృతంగా షేర్ చేస్తున్నారు. సిద్దార్థ్ గల్లా ప్రముఖ పారిశ్రామికవేత్త, రాజర్తింపు తెచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారు. ప్రస్తుతం అశోక్ గల్లా నటిస్తున్న 'వీసా' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. ఇక సిద్దార్థ్ గల్లా మాత్రం సినీ రంగానికి దూరంగా ఉండి కుటుంబ వ్యాపార వ్యవహారాలను నిర్వహిస్తున్నారు. కొంతకాలంగా కొరియన్ యువతి హాయిన్‌తో ప్రేమలో ఉన్న ఆయన, ఇప్పుడు కుటుంబ సభ్యుల అంగీకారంతో కొత్త జీవితానికి శ్రీకారం చుట్టబోతున్నారు.



# ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశంపై పుకార్లు


## అలాంటిదేమీ లేదంటూ టీమ్ వెల్లడి



జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి అడుగుపెట్టబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా జూలై 18న తారక్ కీలక ప్రకటన చేయనున్నారని, అభిమాన సంఘాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించ నున్నారనే వార్తలు వైరల్ అయ్యాయి. ఈ ప్రచారం సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారడంతో తాజాగా ఎన్టీఆర్ టీమ్ అధికారికంగా స్పందించి పూర్తి స్పష్టత ఇచ్చింది. ఇటీవల తమిళనాడులో నటుడు విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించి విజయాన్ని అందుకున్న నేపథ్యంలో, అదే తరహాలో జూనియర్ ఎన్టీఆర్ కూడా రాజకీయాల్లోకి రాబోతున్నారనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. గతంలో 2009 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరఫున ఎన్నికల ప్రచారం నిర్వహించడం, అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశం కావడం వంటి పరిణామాలను ప్రస్తావిస్తూ సోషల్ మీడియాలో అనేక కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే ఈ వార్తలన్నింటికీ ఎన్టీఆర్ టీమ్ ఆదివారం విడుదల చేసిన అధికారిక ప్రకటనతో చెక్ పడింది. టీమ్ విడుదల చేసిన ప్రకటనలో, జూలై 18న రాజకీయ ప్రకటన ఉంటుందంటూ ప్రచారంలో ఉన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఆ రోజు నిర్వహించబోయే కార్యక్రమం 'ఊరు వాడ' పేరుతో ఇప్పటికే ముందుగానే ప్రణాళికాబద్ధంగా రూపొందించిన ఒక సామాజిక కార్యక్రమమని వెల్లడించింది. ఈ కార్యక్రమం ద్వారా 'ఊరు వాడ' కార్యక్రమం లక్ష్యం, ఉద్దేశ్యం, విజన్‌ను ప్రజలకు పరిచయం చేయనున్నట్లు పేర్కొంది. దీనికి రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తెలిపింది. 'ఊరు వాడ' కార్యక్రమానికి సంబంధించిన వేదిక, సమయం, పూర్తి కార్యాచరణ వివరాలను త్వరలోనే జూనియర్

# డోంట్ ట్రబుల్ ది ట్రబుల్' టీజర్ విడుదల

మలయాళ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ ప్రధాన పాత్రలో తొలిసారిగా పూర్తి స్థాయి తెలుగు పాత్రలో నటిస్తున్న చిత్రం 'డోంట్ ట్రబుల్ ది ట్రబుల్'. విభిన్న కథాంశాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ఫహాద్ ఈసారి మరో ఆసక్తికరమైన కాం ఇప్పటికే చిత్రీకరణ చివరి దశకు చేరుకున్న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సోమవారం చిత్రబృందం అధికారికంగా టీజర్‌ను విడుదల చేసింది. విడకస్తాడు. కానీ ఆ తర్వాత ఊహించని పరిణామాలు చోటు చేసుకుంటాయి. సాధారణంగా అయితే ఆ చిన్నారి అతడిని వెంటాడుతూ కనిపించడం టీజర్‌ను మరింత ఉత్కంఠభరితంగా మార్చింది. చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది.



# ఇండియా స్టోరీపై నీలినీడలు

కాజల్, శ్రేయాస్ తల్పాడే కీలక పాత్రలు పోషించిన హిందీ సినిమా 'ది ఇండియా స్టోరీ'. ఈ నెల 24న ఈ సినిమా హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల కాబోతోంది. చేతన్ డీకే దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాకు సాగర్ బి షిండే కథను అందించి, నిర్మిస్తున్నారు. ఈ కోర్ట్ రూమ్ డ్రామా ప్రజలు తీసుకునే ఆహారాన్ని విషతుల్యం చేస్తున్న ఎరువుల నేపథ్యంతో రూపుదిద్దుకుంది. విషపూరిత పురుగు మందుల వ్యవసాయం, దాని వల్ల ప్రజల ఆరోగ్యంపై పడుతున్న తీవ్ర ప్రభావం వంటి అంశాల ఆధారంగా దీనిని తెరకెక్కించారు. 'స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్' అనేది ఈ మూవీ ట్యాగ్ లైన్. ఇదిలా ఉంటే... తాజాగా విడుదలైన టీజర్ లో భారత వ్యవసాయం, పురుగు మందుల వినియోగం, ఆహార భద్రతపై ఇచ్చిన గణాంకాలు వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో ఆగ్రో కెమికల్ రంగానికి చెందిన ఓ ప్రముఖ సంస్థ సీబీఎఫ్‌సి (సెంట్రల్ బోర్డ్ ఫాఫ్ ఫిల్మ్ సర్టిఫికెషన్)ను ఆశ్రయించింది. ఈ సినిమాకు సెన్సార్ సర్టిఫికెట్ ఇచ్చే ముందు వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని కోరింది. ఈ మూవీ తాజా టీజర్‌లో శాస్త్రీయ ఆధారాలను చూపకుండా ప్రజలలో భయాందోళనలకు కలిగించేలా ఉందని ఫిర్యాదు దారులు పేర్కొన్నారు. ఇలాంటి ప్రచారం వల్ల రైతులు, వ్యవసాయ రంగం, వ్యవసాయ ఉత్తత్తులపై ప్రభావం పడే ఆస్కారం ఉందని వారు సి.బి.ఎఫ్.సి.కి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్టు తెలుస్తోంది. అలానే ఈ సినిమాలో పేర్కొన్న అంశాలకు తగిన ఆధారాలు చూపించవలసిందని కోరుతూ నిర్మాతలకు ఇప్పటికే కోర్ట్ నోటీసులు ఇచ్చిందనే ప్రచారం కూడా జరుగుతోంది. ఈ నేపథ్యంలో హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈ నెల 24న విడుదల కావాల్సిన 'ది ఇండియా స్టోరీ'పై నీలినీడలు కమ్ముకున్నాయనిపిస్తోంది. ఈ చిత్రానికి నిశాంత్ భగవత్ సినిమాటోగ్రఫీ అందించగా, మంగేష్ ధాక్డే సంగీతం సమకూరుస్తున్నారు. ఆశిష్ మత్రే ఎడిటింగ్, షకీల్ అజ్మీ సాహిత్యం, అన్మోల్ భావే సౌండ్ డిజైనర్.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma